www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
03-10-2024
సంపుటి : 01 | సంచిక : 151 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా॥ కాచం సత్యనారాయణ
CMD

# కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు



## రణరంగంగా మారిన పశ్చిమాసియా

- కదనానికి కాలుదువ్వుతున్న ఇరాన్, ఇజ్రాయెల్‌లు
- ఉద్రిక్తంగా మారిన మధ్య ప్రాచ్యం
- ఇరాన్‌కు భారీ మూల్యం తప్పదన్న ఇజ్రాయెల్ ప్రధాని
- ఇజ్రాయెల్‌కు అండగా సిద్ధమవుతున్న అమెరికా
- ఇరాన్‌కు సహకరించేందుకు సై అంటున్న రష్యా
- ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు
- థర్డ్ వరల్డ్ వార్ హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

ఇజ్రాయెల్ పై ఇరాన్ వదిలిన బాలిస్టిక్ క్షిపణుల పరంపర ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్ దుస్సాహసానికి ఒడిగట్టిందని, పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, మిత్రదేశం ఇజ్రాయెల్ కు మిలటరీ సాయం చేయడానికి అమెరికా సిద్ధమవుతోంది. ఇజ్రాయెల్ హెచ్చరికల నేపథ్యంలో మిత్రదేశమైన రష్యా నుంచి ఆయుధాలను సమకూర్చుకునే పనిలో ఇరాన్ కూడా నిమగ్నమైంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ క్షిపణి దాడులతో మధ్య ప్రాచ్యం మరింత ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ పై ప్రతిదాడులకు ఇజ్రాయెల్ సిద్ధమవుతోంది. రెండు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రస్తుత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి ఆరంభమేనని పలువురు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో థర్డ్ వరల్డ్ వార్ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లో కొనసాగుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ సంఘర్షణపై భారత్ సహా ప్రపంచ దేశాలు స్పందించాయి.

11



# కిం కర్తవ్యం?

- చెరువులు, నాలాల పరిరక్షణకు ఏర్పాటైన హైడ్రా ఇదే దూకుడు కొనసాగిస్తుందా?
- మూసీ సుందరీకరణకు పడిన అడుగు ముందుకు సాగుతుందా?
- ప్రతిపక్షాలు గట్టిగా నిలదీస్తున్న వేళ ప్రభుత్వం దృఢ సంకల్పం ప్రదర్శిస్తుందా?
- భావి తరాలు బాగుండాలంటే అసలు కావలసిందేమిటి?
- బాధ్యతాయుతమైన ప్రభుత్వం ఏం చేయాలి?
- రాజకీయ పక్షాల వైఖరి ఎలా ఉండాలి?
- ఈ అన్ని అంశాలపై తెలంగాణ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు సమగ్ర విశ్లేషణ

## విషపూరిత మూసీని బాగుచేయాల్సిందే

పూర్తి వివరాలు 4వ పేజీలో...

# అక్కా..
# దొంగ ఏడుపులు ఎందుకు?

## మీరు ఆరోపణలు చేసేవాళ్లు మహిళలు కాదా?



వారికి మనోభావాలు ఉండవా?

మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ మండిపాటు

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని ఆరోపణ

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** "మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు, పెడబొబ్బలు దేనికి? మా పార్టీ తరపున ఆమెపై ఎవరూ మాట్లాడలేదు. ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? కొండా సురేఖ గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి "

మిగతా2లో...

# రాజకీయ వివాదంలో సినిమా

## కొండా సురేఖ వర్సెస్ కేటీఆర్



కేటీఆర్ తీరుతో హీరోయిన్లు ఇబ్బంది పడ్డారు

బ్లాక్‌మెయిల్ చేసి వాళ్ల జీవితాలతో ఆడుకున్నారు

సమంత, నాగచైతన్య విడిపోవడానికి ఆయనే కారణం

మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు

"గత ప్రభుత్వంలో కేటీఆర్ కొందరు సినీ తారల ఫోన్లు ట్యాప్ చేయించి, వారి వ్యక్తిగత సంభాషణలు వారికే వినిపించి బెదిరించారని.. ఓ కుటుంబంలో విడాకులకు కేటీఆర్ కారణమయ్యారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు.ఆమె వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో, సినీ పరిశ్రమలో దుమారం రేపుతున్నాయి.సినీ రంగానికి చెందిన పలువురు సురేఖ వ్యాఖ్యలను తప్పు పడుతూ స్పందించారు. సురేఖ వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్ ఆమెకు లీగల్ నోటీసులు పంపించారు.'ఫోన్ ట్యాపింగ్, మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు అవాస్తవాలు. నా గౌరవానికి భంగం కలిగించేలా ఆమె మాట్లాడారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా ఆమె అవాస్తవాలు చెప్పారు. ఆమె మాటలు నిజమని ప్రజలు భావించే ప్రమాదం ఉంది. సురేఖ 24 గంటల్లో క్షమాపణలు చెప్పకపోతే పరువు నష్టం దావా వేసి క్రిమినల్ కేసు పెడతాను' అని కేటీఆర్ పేర్కొన్నారు.


**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. హీరోయిన్లు తొందరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమాలు విడిచి వెళ్లిపోవడానికి కేటీఆర్ కారణమని ఆమె ఆరోపించారు. కేటీఆర్ తీరుతో పరిశ్రమలో చాలామంది ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో కేటీఆర్ అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు . సమంత , నాగ చైతన్య విడిపోడానికి కారణం కేటీఆర్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది నగ్న సత్యమని అన్నారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా అందరినీ ఇబ్బందులకు గురిచేశారన్నారు. కేటీఆర్ మత్తు పదార్థాలకు అలవాటు పడి వారిని కూడా మత్తు పదార్థాలకు అలవాటు చేసి రేవ్ పార్టీలు పెట్టారని విమర్శించారు. బ్లాక్ మెయిల్ చేసి వాళ్ల జీవితాలతో ఆడుకున్నారని ఆ రోపించారు. కొండా సురేఖ దొంగ ఏడుపులు, పెడబొబ్బలు దేనికి అని కేటీఆర్ చేసిన కామెంట్‌పై కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. నేను దొంగ ఏడుపులు ఎందుకు ఏడుస్తాను? స్వయంగా నా క్యారెక్టర్‌ను కించపరిచేలా పోస్టులు పెట్టినప్పుడు బాధ ఉంటుంది కదా..? గతంలో ఇదే కేటీఆర్ హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారు. హీరోయిన్లకు మత్తు పదార్థాలు అలవాటు చేసిందే కేటీఆర్.

మిగతా2లో...

మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు
# మమ్మల్ని వాడుకోవద్దు

- సాటి వారి వ్యక్తిగత విషయాలను గౌరవించండి
- మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాగార్జున స్పందన



**విశ్వంభర, హైదరాబాద్:** రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోవద్దని ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున కోరారు. సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించాలన్నారు.

మిగతా2లో...



11

## పల్లెపల్లెనా పూల సింగిడి

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ప్రారంభం

ఎంగిలి బతుకమ్మ వేడుకల్లో సందడి చేసిన చిన్నారులు, మహిళలు

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 110 | ₹ 132 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 191 | ₹ 218 |

## ప్రపంచాన్ని దోచుకుంటున్న యుద్ధోన్మాద ఆలోచనలు

ఏఐపీఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ

3





స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తవుతుండగా, బుధవారం గాంధీ జయంతి నేపథ్యంలో చిన్నారులతో కలిసి ప్రధాని మోదీ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అభ్యర్థించారు.

# సంప్రదాయాలను కాపాడే రాష్ట్రంలోనే అభివృద్ధి

దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రం కావాలి

పీఠంలో సభా మండపాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్



**విశ్వంభర, హైదరాబాద్:** ఏ రాష్ట్రంలో సంప్రదాయాలను కాపాడతారో, వాటిని భవిష్యత్తు తరాలకు అందిస్తారో, ఎక్కడ వారికి గౌరవం దక్కుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దుండిగల్‌లోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో అవధూత దత్తపీఠంలో దత్త సభా మండపాన్ని గణపతి సచ్చిదానంద స్వామితో కలిసి ప్రారంభించారు. గణపతి సచ్చిదానంద స్వామిని సత్కరించారు. అంతకుముందు ఆశ్రమంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమం ప్రపంచ

మిగతా2లో...

# రాజకీయ నాయకుడిగా మారిన వ్యూహకర్త

- కొత్త పార్టీని ఏర్పాటు చేసిన ప్రశాంత్ కిషోర్
- జన్ సురాజ్ పార్టీ పేరుతో అధికారిక ప్రకటన
- ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందిందని వెల్లడి

**ఢిల్లీ:** ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారంభించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన.. తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచీ ఆమోదం పొందిందని వెల్లడించారు. దీంతో బిహార్లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. "కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే.. ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారు" అని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు.

- "గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు
- వేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంప్రదాయం అంతం కావాలి. మా పార్టీ రాజవంశానికి చెందినది కాదు"
- అని అన్నారు. జన్ సురాజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు వెల్లడించారు. భాజపాతో
- కలిసి తమ పనిచేస్తుందంటూ కొన్ని విపక్షాలు చేస్తోన్న ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు.
- బిహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పునకు పిలుపునిచ్చిన పీకే.. విద్యారంగంలో ప్రపంచ
- స్థాయి ప్రమాణాలను సాధించేందుకు రాబోయే పదేళ్లలో రూ.5లక్షల కోట్లు అవసరమవుతాయని చెప్పారు.

# గడియారం కోసం న్యాయపోరాటం



**ముంబయి:** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ న్యాయపోరాటం చేపట్టారు. ఎన్నికలో అజిత్ వర్గం 'గడియారం' గుర్తును వినియోగించకుండా నిరోధించాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఓటర్లలో గందరగోళాన్ని సృష్టించకుండా.. అజిత్ పవార్ వర్గం కొత్త గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని పిటిషన్లో కోరారు. ఎన్నో ఏళ్ల పాటు ఎన్సీపీ అధ్యక్షుడిగా వ్యవహరించిన శరద్ పవార్.. ఆ పార్టీ, గుర్తు (గడియారం)తో తనకున్న అనుబంధాన్ని వెల్లడించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. ఇది ఓటర్లలో గందరగోళం సృష్టించే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సుప్రీం కోర్టును ఆశ్రయించిన శరద్.. అజిత్ పవార్ వర్గాన్ని ఎన్నికల్లో ఈ గుర్తును వినియోగించకుండా నిరోధించాలని కోరారు. ఆ పార్టీ కొత్త గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇటీవల పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఓటర్లలో నెలకొన్న గందరగోళాన్ని ఆయన పిటిషన్లో ప్రస్తావించారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలని న్యాయస్థానాన్ని కోరారు. శరద్ వేసిన ఈ పిటిషన్పై సుప్రీం కోర్టు అక్టోబరు 15న విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఎన్సీపీని పిటిషన్పై సుప్రీం కోర్టు అక్టోబరు 15న విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఎన్సీపీని చీల్చుతూ శిందే వర్గంలో చేరిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అజిత్ పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపీగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించింది. అంతేకాకుండా, ఆ పార్టీ జెండా, ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. శరద్ చంద్ర పవార్ వర్గానికి.. 'బూరుగ ఊదుతున్న వ్యక్తి' గుర్తును ఈసీ ఖరారు చేసింది. త్వరలో ఎన్నికల నేపథ్యంలో శరద్ పవార్ కోర్టును ఆశ్రయించారు.

# కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## హరీశ్‌రావు డిమాండ్

**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను ఈ ట్వీట్‌కు జతపరిచారు హరీశ్‌రావు.

# సురేఖమ్మ.. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది

## సబితా ఇంద్రారెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతా రహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె ఎక్స్ వేదికగా అన్నారు. "మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించారా? సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు. తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి" అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు.

# మంత్రి కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్

విశ్వంభర, హైదరాబాద్: మంత్రి కొండా సురేఖకు బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. మంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కేటీఆర్, తనకు సంబంధమే లేని ఫోన్ ట్యాపింగ్, ఇతర అంశాలపై అసత్యాలు మాట్లాడారని ధ్వజమెత్తారు. తన గౌరవానికి భంగం కలిగించాలనే లక్ష్యంతో అడ్డగోలుగా మంత్రి మాట్లాడారని మండిపడ్డారు. అమె మంత్రి పదవి హోదాను దుర్వినియోగం చేశారన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రజలు నిజమని భావించే ప్రమాదముందని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగత విషయాలపై ఊహాగానాలు మానుకోండి...కొండా సురేఖ వ్యాఖ్యలపై సమంత మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నటి సమంత స్పందించారు. తన విడాకులు వ్యక్తిగత విషయమని, వాటిపై ఊహాగానాలు చేయడం మానుకోవాలని కోరారు. వ్యక్తుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా ఉండాలని సూచించారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు.

# అక్కా.. దొంగ ఏడుపులు ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. "హీరోయిన్ల ఫోన్లు టాప్ చేసినట్లు కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడ లేదా? వాళ్ళు ఏడ్వరా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్‌తో కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి " అని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో హైడ్రా కూల్చి వేతలు, మూసీ సుందరీకరణతో పాటు ఇతర పరిణామాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో బుధవారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం చేపడుతున్న మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ దేశంలోనే అతి పెద్ద కుంభకోణం అని ఆరోపించారు. దేశంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం ఈ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ రిజర్వ్ బ్యాంకులా వాడుకోవాలని చూస్తోందని అన్నారు. 2,400 కిలోమీటర్ల నమామి గంగే ప్రాజెక్ట్‌కు రూ.40 వేల కోట్లు ఖర్చయితే, 55 కిలోమీటర్ల మూసీ ప్రక్షాళనకు రూ.1.5 లక్షల కోట్లు ఎందుకని ఆయన ప్రశ్నించారు.



**మంత్రులకు ఏం తెలియదు..**

మరోవైపు మూసీ సుందరీకరణపై మంత్రులకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దమ్ముంటే మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను ఒప్పించాలి. అప్పుడు వెంకటరెడ్డికి మూసీ వద్ద ఉన్న ప్రజలు సన్మానం కూడా చేస్తారు. వెంకట్ రెడ్డికి మూసీ గురించి అవగాహన లేదు. ఆయనకు ఏం తెలవదు. మూసీ పైన ఉన్న సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లపై కూడా ఆయనకు అవగాహన లేదు. ఎస్టీపీలు పూర్తి అయిన తర్వాత మూసీలో మురికి నీళ్లు ప్రక్షాళన అవుతాయన్నారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మాట్లాడాలంటే సీఎం రేవంత్‌కు దడ.. అందుకే యూనియన్ బడ్జెట్ మీద భట్టితో మాట్లాడించారని చెప్పారు.మూసీ మీద ఒక్క నిమిషం అయినా మాట్లాడే కాంగ్రెస్ నాయకుడు ఉన్నారా? మూసీ ప్రాజెక్ట్ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ వివరించలగలదా ? అని ప్రశ్నించారు. త్వరలో మూసీని మేం ఎలా సుందరీకరణ చేయాలి అనుకున్నామో ప్రజలకు తానే వివరిస్తానన్నారు. మూసీకి అసలు రూ.1.50వేల కోట్లు ఎందుకు అవుతాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీకి లక్ష 50 వేల కోట్లు అవుతాయని అభినవ గోబెల్స్ రేవంత్ చెప్పారని, అసలు మంత్రి వర్గ విస్తరణ చేసుకోలేనోడు రాష్ట్రాన్ని బాగు చేస్తానని బయల్దేరాడని విమర్శించారు. విద్య శాఖ మంత్రిని పెట్టండి అని విద్యార్థులే అడుగుతున్నారని చెప్పారు మూసీ బాధితుల తరపున తప్పకుండా మేమే పోరాడుతామని , మూసీ బాధితులు లంచ్ మోషన్ పిటిషన్లు వందల్లో ఉన్నయాని జడ్జి స్వయంగా చెప్తున్నారని తెలిపారు. 21 సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ 23 రూపాయలు రాష్ట్రానికి తేలేదని విమర్శించారు. వరద బాధితులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని , ప్రభుత్వంలో మంత్రులకు పట్టు లేదన్నారు. సీఎంతో మంత్రులకు సమన్వయం లేదని , సీఎం ఒక మాట చెప్తే మంత్రులు మరో మాట చెప్తారని ఆరోపించారు. ఫార్మా సిటీ రద్దు అని సీఎం చెప్తారు.. అధికారులేమో ఫార్మా సిటీ ఉందని చెప్తారని దీంతో ప్రజానీకం అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ఇంతవరకు రైతు భరోసా లేదని , అందరినీ ఆదుకుంటామని రైతు బంధు ఎత్తేశారన్నారు. రైతు బంధుకు పైసలు లేనోళ్ళు మూసీ అభివృద్ధి చేస్తామని చెప్తున్నారని ప్రశ్నించారు.

**మూసీలో బ్యూటిఫికేషన్ కాదు... ఇది లూటిఫికేషన్..**

మూసీ డీపీఆర్ అసలు ప్రభుత్వం దగ్గర లేదని , డీపీఆర్ గురించి భట్టిని ప్రశ్నిస్తే డీపీఆర్ చూపించలేదన్నారు. మూసీ కేవలం లూటీ కోసమేనని, మూసీ కాంగ్రెస్ రిజర్వు బ్యాంకు లాంటిదన్నారు. తెలంగాణ కరువు నివారణ కోసం కాళేశ్వరం ఏర్పడిందని, కాళేశ్వరం గురించి అసెంబ్లీలో మూడు గంటలు కేసీఆర్ వివరించారని తెలిపారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ రిపోర్ట్ ప్రభుత్వం దగ్గర లేదని తెలిపారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పెద్ద స్కాం అని ఆరోపించారు. ప్రభుత్వం అనుముతులు ఇస్తేనే ఇల్లు కట్టుకున్న ప్రజలకు ఇబ్బందులు పడ్తున్నారని, ఇప్పుడు బ్యాంకు ఈఎంఐలు ప్రభుత్వం కడుతుందా ? అని నిలదీశారు. ఒక గర్భిణీ ఇల్లు పోతుందని ఏడుస్తుంది.. ఆమె ఆక్రందన ప్రజలకు పట్టదా అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ వల్ల ఒక్క రూపాయి కూడా జనాలకు ఒరిగేది కాదని మూసీ దగ్గర వచ్చే ఒక కంపెనీ పేరు చెప్పండి అని అడిగారు. ఇల్లు కూలుతుందని గోల్నాకలో ఒకరు గుండె పోటుతో చనిపోయారని తెలిపారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలు అయిందని , చిన్న పిల్లోడు పిలిచినా వస్తా అని చెప్పిన రాహుల్ ఎక్కడ ఉన్నడన్నారు. ఎన్నికలలో హామీల పేరుతో రాహుల్ గాంధీ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రానికి తెలిసే గవర్నర్ హైడ్రా ఆర్డినెన్సుకు ఆమోదం వేశారని తెలిపారు. అసెంబ్లీలో చర్చించకుండానే ఎలా ఆర్డినెన్సు తెచ్చారన్నారు. మూసీ సుందరీకరణ తెచ్చిందే తామని, కానీ ఇలా దోపిడీ చేయాలనుకోలేదన్నారు. మూసీ ప్రాజెక్ట్ మీరు ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో కూడా తెలుసన్నారు. త్వరలో ఆ కాంట్రాక్టర్ పేరు బయట పెడుతామని కేటీఆర్ పేర్కొన్నారు.

# బాపూజీ ఆశయాలు.. యువతకు ఆచరణీయాలు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
- బాపూఘాట్ వద్ద గవర్నర్, సీఎం నివాళులు



**విశ్వంభర, హైదరాబాద్:** గాంధీజీ చూపిన బాటలో నేటితరం నడవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. జాతిపిత సిద్ధాంతాలు, ఆశయాలు యువతకు ఆచరణీయమని ఆయన కొనియాడారు. గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్‌హౌజ్‌లోని బాపూఘాట్‌లో ఆయన మహాత్ముడికి నివాళులు అర్పించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి బాపూఘాట్‌లో మహాత్ముడికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. బాపూఘాట్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు జాతిపితకు పుష్పాంజలి ఘటించారు. నేటి తరానికి గాంధీ సిద్ధాంతాలు ఆచరణీయని ఆయన అన్నారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారానికి అందరూ పాటుపడాలని కోరారు. అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహానికి మండలి ఛైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ సభాపతి మధుసూదనాచారి, ఎమ్మెల్సీ ఎల్.రమణ తదితరులు నివాళులర్పించారు.

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాళులు**

సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ పరిసరాల్లో రహదారులు, వీధులను ఊడ్చి చెత్తను తొలగించారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో పదేళ్ల కిందట ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని కేంద్రమంత్రి అన్నారు.

**జగిత్యాల జిల్లాలో అఖండ సూత్ర యజ్ఞం:**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో అఖండ సూత్ర యజ్ఞాన్ని ఖాదీ బోర్డు ఛైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రారంభించారు. మహాత్ముడికి నచ్చిన ఖాదీ వస్త్రాలను వారంలో ఒక్కరోజైనా ధరించాలని సంజయ్ కోరారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో ఎస్‌బీఐ గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రం ఆ ధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగ్‌పూర్ గ్రామస్థులు గాంధీజీని దేవుడిలా కొలుస్తున్నారు. ఎవరి ఇంట్లో శుభకార్యం జరిగినా గాంధీ విగ్రహానికి కొబ్బరికాయ కొట్టే ప్రారంభిస్తున్నారు.

**జాతిపిత అడుగు జాడల్లో**

వరంగల్ జిల్లా నర్సంపేటలో జాతిపిత అడుగు జాడల్లో నడుస్తామని కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. మహాత్ముడిని స్మరించుకుంటూ కళాకారులు పాటలు పాడి అలరించారు. భద్రాచలంలో వాణిరామ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 800ల మందికి అన్నదానం చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గాంధీ విగ్రహం సాక్షిగా ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. భువనగిరిలో నూతన గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.

**తెలంగాణ భవన్‌లో గాంధీ చిత్ర పటానికి నివాళులు**

**మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో గాంధీ చిత్ర పటానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నివాళులర్పించారు. హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని మహాత్ముడి విగ్రహానికి మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన, పీడిత వర్గాల ప్రజలకు దారిచూపిన గొప్ప మహనీయుడని కొనియాడారు.**

# సిగ్గుగా లేదా?

## మంత్రి కొండా సురేఖను ప్రశ్నించిన అక్కినేని అమల



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ.. తన కుటుంబ సభ్యులపై చేసిన వివాదస్పద వ్యాఖ్యలపై నటి అమల అక్కినేని ఘాటుగా స్పందించారు. ''ఒక మహిళా మంత్రి రాక్షసంగా మారడం.. చెడుగా కల్పిత ఆరోపణలను చేయడం, వారి రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలోని పౌరులను వాడుకోవడం నాకు దిగ్భ్రాంతిని కలిగించింది. మంత్రి గారూ..మీకు సిగ్గుగా లేదా.. ఎలాంటి వాస్తవాలు లేకుండా నా భర్త గురించి పూర్తిగా అసత్య కథనాలను ప్రచారం చేయడం నిజంగా సిగ్గుచేటు. నాయకులు నేరస్తుల్లా దిగజారి ప్రవర్తిస్తే మన దేశం ఏమవుతుంది? మిస్టర్ రాహుల్ గాంధీజీ.. మీరు వ్యక్తుల గౌరవమర్యాదలను విశ్వసిస్తే, దయచేసి మీ రాజకీయ నాయకులను అదుపులో ఉంచుకోండి. అలాగే మీ మంత్రి నా కుటుంబానికి క్షమాపణలు చెప్పి ఆమె విషపూరిత వ్యాఖ్యలను ఉపసంహరించుకునేలా తక్షణమే చర్యలు తీసుకోండి. ఈ దేశ పౌరులను రక్షించండి..'' అంటూ అమల అక్కినేని ఘాటుగా స్పందించారు.

# రాజకీయ వివాదంలో సినిమా

(మొదటి పేజీ తరువాయి)

అని తెలిపారు. "కేటీఆర్ నీవు తల్లికి పుట్టలేదా.. పెళ్లి చేసుకోలేదా.. పిల్లలను కనలేదా.. మనిషివి కాదా..?' అని కేటీఆర్‌పై కొండా సురేఖ మండిపడ్డారు. "నా వ్యక్తిత్వం ప్రతి ఒక్కరికీ తెలుసు. అసభ్యకరమైన పోస్టులు పెట్టడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. నాపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెట్టాం. పోలీసులు చర్యలు తీసుకుంటారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రెస్‌మీట్‌ను ఆహ్వానిస్తున్నా. మొన్న అసెంబ్లీలో సబితక్కను.. ఆ అక్కలను నమ్ముకుంటే అని సీఎం మాట్లాడితే ఆర్భాటం చేసి ఇష్యూ చేశాడు కేటీఆర్. ఈరోజు బీసీ మహిళా మంత్రి మీద అసభ్యకరంగా ఎందుకు పోస్టులు పెడితే ఖండించడం లేదు. రాజకీయం వేరు.. వ్యక్తిగతంగా మాట్లాడడం వేరు. నాపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని పార్టీ నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉంది. మూడు అకౌంట్లు దుబాయి నుంచి జరుగుతున్నాయి. గతంలో విజయలక్ష్మి, సీతక్కపై ట్రోల్స్ చేశారు. ఇవాళ నన్ను బలి చేస్తున్నారు" అని కొండా సురేఖ తెలిపారు. సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు.

# మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు మమ్మల్ని వాడుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యత గల మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ మహిళగా తమ కుటుంబంపై చేసిన ఆరోపణ పూర్తిగా అబద్ధమని ఆయన తెలిపారు. మంత్రి కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. "గౌరవనీయ మంత్రివర్యులు కొండా సురేఖగారి వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులను విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను " అని నాగార్జున ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మరోవైపు మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ కూడా మండిపడ్డారు. "సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే చిన్న చూపా..?" అని ప్రశ్నించారు.


# సంప్రదాయాలను కాపాడే రాష్ట్రంలోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెంది ప్రజలందరికీ ఉపయోగపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రం సుఖశాంతులతో పాడి పంటలతో వర్ధిల్లాలని, తెలంగాణలో ఆశ్రమం నిర్మించిన గణపతి సచ్చిదానంద స్వామికి ప్రజల తరపున ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న ప్రధాని

- విద్యార్థులతో కలిసి చీపురుపట్టిన మోదీ
- ఈ కార్యక్రమంలో ప్రజలూ పాల్గొనాలని పిలుపు



**న్యూఢిల్లీ:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ లో ప్రజలు సైతం పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం.



# ప్రపంచాన్ని దోచుకుంటున్న యుద్ధోన్మాద ఆలోచనలు

**విశ్వంభర, హైదరాబాద్:** సామ్రాజ్యవాద, యుద్ధోన్మాద ఆలోచనలు ఈ ప్రపంచాన్ని దోచుకుంటున్నాయని అఖిల భారత శాంతి సంఘీభావం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ అన్నారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో చైతన్యపురిలో రాష్ట్ర ఏఐపీఎస్ఒ ప్రధాన కార్యదర్శి డా. కాచం సత్యనారాయణ అధ్యక్షతన గాంధీ జయంతి ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగని ప్రభాకర్, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.యల్., గ్రేటర్ హైదరాబాద్ హయత్ నగర్ ఏరియా డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య, రాష్ట్ర కార్యదర్శులు డా. సమతా రోష్నీ, జేకే. శ్రీనివాస్, పోలగాని రవి కిశోర్, రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ దేశానికి గాంధీజీ చేసిన సేవలను, లౌకికవాదం గురించి "ఫ్రీ పాలస్తీనా" గురించి ప్రపంచ శాంతి గురించి గాంధీ మహాత్ముడు చేసిన కృషి దేశానికి ఆదర్శమని తెలిపారు.బొమ్మగని ప్రభాకర్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులతో పాలస్తీనా, గాజా నష్టాలకు గురయ్యాయని అన్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం జరుగుతుందనీ, యుద్ధ ప్రమాదాన్ని, నష్టాన్ని ఈ ప్రపంచం అనుభవించి ఆ జ్ఞాపకాలను ఇంకా మరిచిపోలేదన్నారు. పాలస్తీనా కొరకు, లౌకిక భారతదేశం కోసం గాంధీ కృషి ఆదర్శనీయమన్నారు. రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.యల్. మాట్లాడుతూ అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం దేశ వ్యాపితంగా గాంధీ జయంతి నిర్వహిస్తూ, యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తోందని అన్నారు. హయత్ నగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేకే శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి రవి కిశోర్, ఇరుగు శ్రీధర్, రాష్ట్ర నాయకులు డా. సమతా రోష్నీ, యర్రమాద కృష్ణా రెడ్డి, బొమ్మగాని నాగభూషణం, అరుణ్ కుమార్, చిన్నోజు సాగర్, దాము మహేందర్, సాయి, పరమేష్, మహేష్, రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, వెంకట్, శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు

**ఎస్ ఫౌండేషన్ చైర్పర్సన్ సునీత జగదీష్ రెడ్డి**



**విశ్వంభర, సూర్యాపేట:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆడపడుచులు ఆటలాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ గా పూజిస్తారని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే సతీమణి సునీత జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం సునీత జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా ప్రారంభించారు.

## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నేటి నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు కొనసాగనున్నాయి. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ వసతిగృహాల్లో, కాలనీల్లో, ఆలయాల్లో మహిళలు ఉత్సహంగా జరుపుకున్నారు. యువతులు, మహిళలు అందమైన బతుకమ్మలను పేర్చి చుట్టూ చేరి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మ! తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ.! తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఆడిపాడే వేడుక. అంతా ఒక్కచోట చేరి తమ అనుభవాలనే పాటలుగా మలిచి చప్పట్లతో గౌరమ్మను కొలిచే 9 రోజుల పాటు కొలిచే పూల సంబరం. 9రోజుల పాటు ఘనంగా జరిగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా తొలిరోజు జరిగే ఎంగిల పూల బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరిగాయి. నెక్లెస్‌రోడ్డులో మంత్రి సీతక్క బతుకమ్మ చుట్టూ ఆడిపాడారు.























విశ్వంభర V3 NEWS

# విషపూరిత మూసీని బాగు చేయాల్సిందే!



## జలవనరుల రక్షణకు శాశ్వత ప్రణాళికలు..చట్టాలు అవసరం

## నేతల్లో దృఢ సంకల్పం...చిత్తశుద్ధి ఉండాలి

**హైదరాబాద్ చరిత్రలో అత్యధిక వర్షపాతం నమోదైన సంవత్సరాల్లో 1908లో 15.32, 1989లో 2000లో 24.సెం.మీ వర్షపాతం నమోదైంది. వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం యంత్రాంగం మాత్రం వర్షం వచ్చినప్పుడు చూద్దాం, వరదలు వస్తే సహాయం చేస్తాం, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తాం అంటూ ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటోంది. శాశ్వత ప్రయత్నంమాత్రం ఈ ప్రభుత్వాలు చేయడం లేదు. చినుకు పడితే బురద. రోడ్డెక్కాలంటే రోత... కాస్త గట్టి వానొస్తే కాలనీలు, బస్తీల్లో ఎక్కడ చూసినా నీళ్లే... గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాల పాలవడంతో వచ్చిన దుస్థితి ఇది. రియల్టర్ల ధనదాహానికి, అధికారుల అవినీతి తోడై... చెరువులు, కుంటలన్నీ కాలనీలుగా, భారీ భవనాలుగా మారిపోతున్నాయి.**

### ఎన్ఆర్ఎస్సీ అధ్యయనం ఆధారంగా ముందుకు...

హైదరాబాద్‌లో చెరువులు, నాలాల కబ్జాలపై 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ అథారిటీ (హైడ్రా)'ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఎన్ఆర్ఎస్సీ.. గ్రేటర్ హైదరాబాద్ నగరంతోపాటు శివారు ప్రాంతాల్లోని 56 ప్రధాన చెరువుల పరిస్థితిని పరిశీలించింది. 1979లో 10,416.8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ జలవనరులు... గత ఏడాది చివరి నాటికి 3,974.1 ఎకరాలకు పడిపోయాయని తేల్చింది. అంటే 61 శాతం మాయమై 39 శాతమే మిగిలినట్టు లెక్కగట్టింది. ఇదిలా కొనసాగితే భవిష్యత్తులో హైదరాబాద్ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, తగిన చర్యలు చేపట్టాలని పేర్కొంది. ఇక గొలుసుకట్టు చెరువులకు రాష్ట్రం ప్రసిద్ధి చెందగా చెరువుల నగరంగా హైదరాబాద్ చరిత్రపుటల్లో నిలిచింది. అయితే జనావాసాలు చెరువు ల్లోకి చొచ్చుకుని పోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని నీటి పారుదల శాఖ తేల్చి వేసింది. 1908 లో మూసి వరదల నాటికి 860 చదరపు మైళ్ల హైదరాబాద్ విస్తీర్ణంలో ఉన్న 800 గొలుసు కట్టు చెరువుల్లో 221 చెరుపుకట్టలు తెగగా పునరుద్ధరించారు. అయితే కాలక్రమేణ 800 చెరువుల్లో 185 జీహెచ్ఎంసి, 7 చెరువులు హెచ్ ఎండీసీ పరిధిలో మిగిలాయి. దీనికి ప్రధానకారణం రాష్ట్రాన్ని అనేక సంవత్సరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలించిన కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు తీసుకున్న తప్పుడు నిర్ణయాలేనని స్పష్టం అవుతోంది.

### మిషన్ కాకతీయతో కొంత మేలు

తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన నాటికి ఉన్న చెరువు లను మిషన్ కాకతీయలో పునరుద్ధరించడంతో బలోపేతమయ్యాయి. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువులు పూర్తి స్థాయి నీటి మట్టాలకు చెరుకోగా మూడు చెరువులు ప్రమాద ఘంటికలు మోగించాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మిగిలిన 192 చెరుల పటిష్టత, నీటి నిల్వ సామర్థ్యంపై రాష్ట్రా సాగునీటి శాఖ 15 నిపుణల బృందాలు ఏర్పాటుచేసి ప్రతి చెరువు పటిష్టతను పరిశీలించాయి . గత తెలంగాణ బీఆర్ఎస్ ప్రభుత్వం మరికొద్దిరోజుల్లో సమగ్రమైన నివేదిక ప్రభుత్వానికి సమర్పించేందుకు నిపుణుల బృందాలు నిరంతరం శ్రమించాయి. 1908లో మూసీ ఉప్పొంగడానికి ఆనాటి 221 చెరువుల కట్టలు తెగడమే ప్రధానకార ణంగా చరిత్ర చెపుతుంది. అనాటి వరదల్లో 15 వేల మంది మూసిలో కొట్టకు పోయారు. అయితే ప్రస్తుతం 1908 నాటి వరాలకంటే అధికంగా వర్ష పాతం నమోదు అయినప్పటికీ ప్రమాదం తీవ్రత ఘననీయంగా తగ్గించడంలో గత ప్రభుత్వాలు కొద్దిగా విజయం సాధించాయి. వర్షాలు కురుస్తుండగానే చెరువుల పరిరక్షణకు బృందాలు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ చెరువుల కట్ట లను తాత్కాలికంగా బలోపేతం చేశారు. అయితే ఈ చర్యలు శాశ్వతంగా ఉండేందుకు ప్రస్తుతం 15 నిపుణుల బృందాలు ప్రతి చెరువును సమగ్రంగా పరిశీలించి చెరువుల వారిగా నివేదికలను రూపొందించారు. ఇందులో ప్రతి చెరువు విస్తీర్ణం, నీటి సామర్థ్యం, చెరువు బలహీనానికి కారణాలను పొందుపర్చారు. బలహీనంగా ఉన్న చెరువులకు పటిష్టమైన కట్టలు, తూముల సామర్థ్యం పెంపు, వరదనీటి తరలింపు అంశాలను అధ్యయనం చేస్తున్నారు. అయితే చెరువుల చారిత్రిక ప్రాధాన్యత కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నారు. మిషన్ కాకతీయలో 192 చెరువుల్లో అనేక చెరువులను పునరుద్ధరించడంతో భవిష్యత్తులో కూడా ప్రమాదాలు తగ్గే అవకాశాలే అధికంగా ఉన్నాయని ఇప్పటికే నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది.

### భవిష్యత్ కోసం భారీ ప్రణాళిక

అయితే భవిష్యత్ తరాలకు కూడా పునరుద్ధరించిన చెరువులను అందించడానికి భారీ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించేందుకు నిపుణుల బృందాలు సమగ్రమైన నివేదికలతో ముందుకు వస్తున్నాయి. 800 చెరువుల్లో మిగిలిన 192 ను శాశ్వతంగా కాపాడుకోవడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. శాశ్వత చర్యలపై సమగ్ర అధ్యయనానికి తెరలేపింది. అయితే ఇప్పటికీ చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయి. అయితే భవిష్యత్ తరాలకోసం చెరువుల పునరుద్ధరణకు, వరదల తాకిడిని సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి చరిత్రలో నిలిచిపోయే అవకా శాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. చెరువు మీద నిర్మితమవుతున్న బస్తీలు ఎఫ్ టి ఎల్ లో వెలుస్తున్న కాలనీలు... నాలాలపై పుట్టుకొస్తున్న భవనాలు... కాలనీలకు నీళ్లు వచ్చి మునిగిపోతున్నాయి. చెరువు నుండి నాలాల ద్వారా మూసి వరకు అనీటి ప్రవాహం సాగుతున్న తీరు. ఆ మార్గంలో ప్రభావితమైనవేం చేయాలంటే... మొత్తం 185 చెరువులు 200 పైగా ఉన్న కుంటలు ఎపిజీఎల్ పరిధిలో వందలాది బస్తీలు కాలనీలు వెలిశాయి. అలాగే సుమారు 1600 మీ. పరధిలో విస్తరించిన నాలాలకు ఆనుకుని కూడా బస్తీలు వెలిశాయి. ఈ అక్రమాలవల్లే చెరువు కుంటలు నాలాలలో ప్రవహించే వర్షపు నీటిని సాఫీగా పోకుండా బస్తీలు కాలనీలు అడ్డుగా ఉన్నాయి. ఇప్పటికిప్పుడు వరద నీటిని శాశ్వతంగా పరిష్కరించాలంటే గత ప్రభుత్వం పది వేల కోట్ల రూపాయలు నిధులు అవసరం పడతాయని గత ప్రభుత్వం చెప్పింది. వీటితో ప్రధానమైన సమస్య నాలాలపై ఉన్న దాదాపు పదివేల అక్రమ నిర్మాణాలు తొలగించాల్సిన అవసరం ఉందని గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అన్నారు. మరోవైపు బస్తీలలో రూ. 3800 కోట్లతో గత ప్రభుత్వం తలపెట్టిన డ్రైనేజీ మాస్టర్ ప్లాన్ అమలు చేశాయి.



వరదలు రావడానికి ప్రధాన కారణం వందలాది చెరువుల స్థలాల్లో జనావాసాలు నిర్మించడమే కారణమని నిపుణుల కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. అయితే అక్రమాలను ఏ మేరకు సవరించాలనే అంశాన్ని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవల్సి ఉంది. అయితే ప్రస్తుతం మిగిలిన చెరువుల ప్రాంతాల్లో చెరువులు అనుకుని జనవాసాలు రావడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకప్పటి చెరువుల్లో నివాసాలు ఏర్పడినప్పటికీ వర్షం కురవగానే నీరు తమ ప్రాంతానికి తిరిగి వస్తుంది. అంటే చెరువులు ఉప్పొంగడంతో హైదరాబాదులో వరదలు ప్రవహిస్తున్నాయడానికి బదులుగా చెరువుల్లోనే నగరం విస్తరించిందనడం ఉత్తమంగా ఉంటుందని ఇంజనీరు భావిస్తున్నారు. అయితే జనవాసాలకు ఇబ్బందులు కలకుండా భారీ వరదలను కూడా భరించే విధంగా హైదరాబాద్ లోని 192 చెరువుల కట్టల పటిష్టతతోపాటుగా చెరువులను పూడిక తీసి నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకే నిపుణుల బృందాలు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. అలాగే 1563 లో నిర్మించిన హుస్సేన్ సాగర్ పునరుద్ధరణకు 10 మంది ఇంజనీరింగ్ నిపుణులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ హుస్సేన్ సాగర్ పటిష్టతతో పాటుగా ఈ ప్రదేశాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు ముందుకు వెళ్ళాయి. అలాగే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పటిష్టతకు ప్రభుత్వం పూనుకుంది. ఇప్పటికే మిషన్ కాకతీయలో 35 వేల చెరువులను పునరుద్ధరించిన ప్రభుత్వం మరో 10 వేల చెరువులపై కూడా దృష్టి సారించింది. అయితే ఇటీవల భారీ వర్షపాతం నమోదు అయినప్పటికీ ప్రభుత్వం తీసుకున్న చర్యలఫలి తంగా రాష్ట్రవ్యాప్తంగా కేవలం 25 చెరువుల కట్టలు తెగాయి, కానీ ప్రాణ నష్టం సంభవించలేదు.

**చెరువుల్లో జనావాసాలే వరదలకు కారణం**



### కేంద్రం ప్రత్యేక పథకం రూపొందించి అమలు చేసినా..

ఈ ఆక్రమణలు ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు. ఒకనాడు దేశంలో చెరువుల సంఖ్యలను వాటికింద సాగవుతున్న విస్తీర్ణంలోనూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఎంతో ముందుండేది. కానీ క్రమేపీ వీటి పరిరక్షణపై రాష్ట్ర పాలకులకు శ్రద్ధ తగ్గిపోయింది. చివరకు దేశంలో చెరువుల పునరుద్ధరణకు ఆనాటి కేంద్రప్రభుత్వం ప్రత్యేక పథకం రూపొందించి అమలు చేసినా అప్పుడున్న రాష్ట్ర పాలకులు దాన్ని అంతగా ఉపయోగించుకోలేకపోయారు. ఈ విషయంలో సాక్షాత్తూ ఆనాటి కేంద్ర మంత్రిత్వశాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒకదశలో చిన్న నీటి వనరులను మరమ్మత్తు చేయడంలో ఆంధ్రప్రదేశ్ కు ఉన్న ఇబ్బందులేమిటో తెలుసుకోవాలని ఆదేశించిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చెరువులపై అధ్యయనం కోసం కేంద్ర స్థాయీ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి అనేక విషయాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ఉమ్మడి రాష్ట్రం లో ఒకనాడు డెబ్బై ఐదువేల ఏడువందల అరవైఒక్క చెరువు లు, చిన్ననీటి వనరుల ద్వారా 16.4 లక్షల హెక్టార్ల సాగుకు నీరు అందేదని, కానీ ప్రస్తుతం ఎన్ని చిన్న నీటి వనరులు న్నాయో, వాటికింద ఏ మేరకు సాగవుతుందో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన రికార్డులు లేవని స్పష్టం చేసింది. ఈ చెరువుల మరమ్మత్తుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉపయోగించలేకపోయిందని స్థాయీ సంఘం తన నివేదికలో వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రానికి ప్రపంచ బ్యాంకు రుణం ఇరవై ఐదు శాతం, కేంద్ర నిధులు కలిపి వెయ్యి నలభై నాలుగు వేల కోట్ల రూపాయలతో మూడు వేల చెరువుల పునరుద్ధరణకు కార్యక్రమాన్ని 2007-08లో ప్రారంభించినా 2014 ఆరంభం నాటికి లక్ష్యంలో నాలుగో వంతు కూడా మరమ్మత్తులకు నోచుకోలేదు. అంతేకాదు వ్యవసాయ వ్యర్థాలు, రసాయనిక మురుగునీరు, పారిశ్రామి క వ్యర్థాలతో చాలా ప్రాంతాల్లో చెరువులు నిరుపయోగంగా మారిపోయాయని ఆనాడే ఆ నివేదికలో వెల్లడించారు. చివరకు భూగర్భజలాలు కూడా కలుషితమవుతున్నాయని స్థాయీ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎవరు అధికారంలో ఉన్నా చిన్ననీటి వనరుల విషయంలో శ్రద్ధతీసుకోలేదని చెప్పొచ్చు. కొత్తవి నిర్మించకపోతేపోయారు. ఉన్నవాటిని కూడా కాపాడుకోలేకపోయారు. కొన్ని మరమ్మత్తులకు నోచుకోలేక వరదనీటికి పడిన గండ్లు పూడ్చేవారు లేక, మరికొన్ని సాగు కోసమో, ఇండ్ల పట్టాల కోసమో ఆక్రమణకు గురై వేలాది చిన్ననీటి వనరులు అదృ శ్యమైపోయాయి.తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో 1956 లెక్కల ప్రకారంచిన్ననీటి వనరుల కింద దాదాపు పదకొండు లక్షల ఎకరాలకుపైగా భూమి సాగు అవుతుండగా, 1998 నాటికి నాలుగోవంతుకు తగ్గిపోయింది. నగరాల్లో, పట్టణాల్లోనికుంటల కింద ఉన్న ఆయకట్టు భూముల స్థానంలో పెద్ద పెద్ద కాలనీలు వచ్చాయి. సాగునీరు అవసరం లేకుండాపోవడంతో ఆ కుంటలు మురికి నీరు కూపాలుగా రూపాంతరం చెందుతాయి. భూముల విలువలు కోట్లరూపాయలలోకి చేరుకొన్నాయి.

### నడుం కట్టిన రాష్ట్ర ప్రభుత్వం

ఇంతకాలం పాలకుల నిర్లక్ష్యానికి, కొందరి అధికారుల నిర్లక్ష్యం, అవినీతికి గురైన చిన్ననీటి వనరులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం కట్టింది. ఎవరి సలహానో మరెవరి ప్రేరణో ఏమో, కారణాలేమిటో కానీ ఆక్రమణలకు గురైన చిన్ననీటి వనరుల చెర విడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆయన పులిమీద స్వారీచేస్తున్నట్లే. ఆటంకాలు, అడ్డంకులు ఒత్తిళ్లు తట్టుకొని లక్ష్యాన్ని సాధించగలిగితే చరిత్రలో నిలిచిపోతారు. ఏమాత్రం వెనుకడుగు వేసినా, పక్కదారి పట్టినా ఆయన రాజకీయ, జీవితంలో ఇది ఒక మచ్చలాగా మిగిలిపోడమే కాదు, ఎన్నో అపవాదులు, ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే హైదరాబాదు తోపాటు పరిసరప్రాంతాల్లోని కుంటలు, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమించుకొని నిర్మించుకొన్న పెద్దపెద్ద భవనాలను సైతం కూల్చివేశారు.

### పొలిటికల్ 'హైడ్రా'మా కాదని చెప్పగలగాలి

అయితే హైడ్రాపై 'అదేముందిలే, ఎట్లొచ్చిందో అట్లా పోతుంది లే....' అనే రాజకీయ విమర్శలు కూడా వెల్లువెత్తుతుండటం గమనార్హం. కాంగ్రెస్, ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ తన రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకునేందుకు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకే ఈ సంస్థను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యానాలు, కామెంట్లన్నింటికీ చెక్ పెట్టాలంటే ఆక్రమణదారులు ఎంతటివారైనా సరే, వదిలిపెట్టకుండా కూల్చివేతలు కొనసాగించటం ద్వారా హైడ్రా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుంది. రాజకీయ ప్రమేయం కాని, లేని నిఖార్సయిన సంస్థ అనే విధంగా అది తన సత్తా చాటాలి. తద్వారా ఇది పొలిటికల్ హైడ్రా'మా కాదని చెప్పగలగాలి. అలా చాటగలిగినప్పుడే ప్రభుత్వానికి, హైడ్రాకు ప్రజల మద్దతు ఉంటుంది. హైడ్రాతో సంబంధం లేకపోయినా హైదరాబాద్‌లోని మూసీ పరివాహక ప్రాంతంలో నాలాల పక్కనున్న సుమారు 11 వేల వేల కుటుంబాలను కూడా తరలించనున్నారనే వార్తలు వెలువడుతున్న వేళ... వారందరికీ నష్టపరిహారం, పునరావాసం తదితరాంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాగించి, పరిష్కరించాల్సిన అవసరముంది.

### శాశ్వత ప్రణాళికలు, చట్టం రూపొందించాలి

తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకొంటున్న ఈచర్యలు అధికశాతం ప్రజలు మద్దతు పలుకుతున్నారు. కానీ ఈ పదవులు మనుషులు శాశ్వతంకాదు. ప్రభుత్వాలు మారినప్పుడో, నేతలు మారినప్పుడో ప్రాధాన్యతలు, విధానాలు మారిపోతాయి. అందుకే ఈ చిన్ననీటి వనరులను కాపాడేందుకు శాశ్వత ప్రణాళికలు, చట్టం రూపొందించాలి. క్షేత్రస్థాయిలో ఈ చిన్న నీటివనరులు ఆక్రమణలకు గురికాకుండా పట్టిష్టమైన గోడలు, కంచె నిర్మించాలి. ఎన్ని ఆక్రమణలుతొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యం తీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులనుమరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచే అవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగాఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరు కలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి. సాధ్యమైనచోట్ల గోదావరి, కృష్ణా నదుల నీళ్లుతో నింపే ప్రయత్నంచేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని ఒడిసిపట్టి ఈ కుంటల్లోకి మళ్లించాలి. బోరుబావుల్లో నీటిమట్టంపెరిగి ఇవి ఊట చెరువు లుగా ఎంతగానో పనిచేస్తాయి.అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన 'మూసీ' సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరగా ఉంటుంది. ఈ లక్ష్యం నెరవేరాలంటే ఎంతో దృఢసంకల్పం కావాలి. అందుకు చిన్న నీటి వనరుల రక్షణ కోసంమరింత పటిష్టమైన చట్టం అవసరం.హైడ్రాతో భవిష్యత్ తరాలకు మేలు జరగాలని సీఎం లక్ష్యంగాపెట్టుకున్నారు. తమిళనాడు, కేరళ, హిమాచల్ ప్రదేశ్, బెంగుళూరు. కేరళ. ముంబాయి. ఢిల్లీ. బీహార్. ఆంధ్రప్రదేశ్. ఒరిస్సా. ఉత్తరాఖండ్ వంటి పరిస్థితులు మన దగ్గర రాకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హైడ్రా టార్గెట్ కూడా ఇదే అంటూ ఉన్నతాధికారులు చెప్తున్నారు. అయితే లేక్ పరిరక్షణ కోసంప్రభుత్వం ప్రత్యేక నిధులను కూడాకేటాయించాలని భావిస్తున్నది. గత సమైక్య ప్రభుత్వాలు ఈ దిశగా కృషి చేయకపోవడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితిని ఎదుర్కొవాల్సి వస్తుందని సీఎం తన సమీక్షలలో వెల్లడించారు.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్ సత్తా పార్టీ,
రాష్ట్ర అధ్యక్షుడు
ఫోన్ :9550844433

# నిరుపేదలకు అండగా గాంధీజీ ఫౌండేషన్

## ★ నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### ★ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే ఫౌండేషన్ ఆశయం: డాక్టర్ కోడి శ్రీనివాసులు



**విశ్వంభర, నల్గొండ జిల్లా, చండూర్:** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. గాంధీ జయంతిని పుస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులలో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగాలేని నిరుపేదలకు మెడిసిన్ కొనుకొనుట కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఎమ్మెల్యే ఘన నివాళి



**విశ్వంభర, పటాన్‌చెరు :** జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతినీ పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 155వ జయంతి వేడుకలను బుధవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, అఫ్జల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమురగూడెం వెంకటేష్, పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి



**విశ్వంభర, రంగారెడ్డి :** న్యూ పవర్ కుంగ్‌ఫు అకాడమీ అహ్మద్ మాస్టర్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో 155 వ గాంధీ జయంతి వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఫరూక్ నగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ మాస్టర్ (బ్రూస్లీ )మాట్లాడుతూ గాంధీజీ స్వాతంత్ర సమరంలో కీలకపాత్ర వహించారని జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజడలు,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని విద్యార్థి, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అహింసా,సత్యాగ్రహాలే గాంధీజీ ఆయుధాలు



**విశ్వంభర, రంగారెడ్డి :** కొందుర్గు మండలం తంగెళ్ళపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బాయికాడి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ గౌడ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గాంధీ అహింసా సత్యాగ్రహాలే ఆయుధాలుగా యావత్ భారతాన్ని ఏక తాటిపై నడిపి భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపిన మహనీయుడు మహానుభావుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ మార్గం అందరికీ అనుసరణీయం



**విశ్వంభర, మహబూబాబాద్ :** పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి, కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మహబూబాబాద్ శాసన సభ్యులుడాక్టర్ భూక్యా నాయక్. ఎమ్మెల్యే మాటాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు వారి యొక్క అడుగుజాడల్లో వారి యొక్క నడిచి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అలాగే అక్టోబర్ 2, గాంధీ జన్మించిన భారతదేశంలో గాంధీ జయంతి ఎంతో గొప్పగా జరుగుతుంది. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రధారి అయిన గాంధీని దేశమంతా తలచుకుంటుంది స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటన్ పాలనను ముగించారు. ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు




**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా గుర్తించే బతుకమ్మ వేడుకను భద్రాచలం పట్టణంలోని క్రాంతి విద్యాలయంలో మంగళవారం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ముందుగానే చిన్నారులతో పాఠశాల యజమాన్యం బతుకమ్మ సంబరాన్ని జరిపింది. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకొని ఆటపాటలతో అలరించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఐ. హేమ శిల్ప అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు

**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చేరు నియోజకవర్గం అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పటాన్ చేరు మండలం చిట్కుల్ గ్రామంలోని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నీలం మధు ముదిరాజ్ ఘనంగా నివాళులర్పించారు. భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. ఈవో కవిత, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వి నారాయణరెడ్డి,కృష్ణ,చాకలి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి



**విశ్వంభర, అంబర్ పేట్:** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అంబర్పేట్ లో గాంధీజీకి నివాళులర్పించారు. బుధవారం ఉదయం అంబర్పేట్ లో గాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డితో కలిసి మహాత్మునికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సత్యం, సామరస్యం, సమానత్వం అనే మహోన్నత సిద్ధాంతాలతో మహాత్ముని జీవితం కొనసాగిందని కొనియాడారు. ఆయన ఆదర్శాలు నేటికీ దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, శ్రీరాములు ముదిరాజ్, అఫ్రోజ్ పటేల్, మిర్యాల రవీందర్, మిర్యాల శ్రీను, దిలీప్ రాజ్, శ్రీను,వెంకట్రాజు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా గాంధీ జయంతి



**విశ్వంభర, పరిగి:** భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని, మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్



**విశ్వంభర, షాద్ నగర్ :** గాంధీ జయంతి పురస్కరించుకుని గంజ్‌లో గాంధీ విగ్రహానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ కొంకళ్ళ చెన్నయ్య, నేతలు చెంది తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, అగ్గనూర్ బస్వం ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, రఘు నాయక్, బాలరాజు గౌడ్, ఖదీర్, వాసు, జగదీష్, నరేష్, సత్తయ్య, మన్నే రవి, రాజు నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు.



**విశ్వంభర,ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మ గాంధీజీ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఆవరణలో ఉన్న మహనీయుని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వరాజ్యం సాధించిన బాపూజీ గారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలి. సమాజ హితమే అభిమ తంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి కావాలని కాంగ్రెస్ నాయకులు కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పున్న గణేష్, పెద్దవూర సైదులు, వెంకటేష్ గుప్త, పగడాల శ్రీశైలం, వంగాల శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, శివ, శ్రీకాం త్, సాయి, భువనేశ్వర్, నగేష్, నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి నివాళులు



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోనీ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి జయంతి సందర్బంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించిన డివిజన్ పార్టీశ్రేణులు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, నాయకులు సాజీద్, గొడుగు శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మురళీధర్ రెడ్డి, జగిని రమేష్ గుప్త, జగన్,శివ నాయక్, ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

## అందరూ గాంధీజీ మార్గంలో పయనించాలి



**విశ్వంభర, అంబర్ పేట్:** గాంధీజీ 155వ జయంతి సందర్భంగా అంబర్పేటలోని మహాత్మాగాంధీ విగ్రహంవద్ద పలువురు రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన సూచించిన శాంతి మార్గంలో అందరూ పయనించాలని మాజీ ఎంపీ హనుమంతరావు అన్నారు. మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోలుపునూరి కృష్ణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, పులిజగన్ రాంమోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్ నగర్‌లో ఘనంగా గాంధీ జయంతి



**విశ్వంభర, ఫరూక్ నగర్:** అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ ఫరూక్ నగర్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం జయంత్ రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎం ప్రమోద్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ కుమారి జెరూషా, టైపిస్టు శైలజ, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

**విశ్వంభర, ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని అల్కాపురి పార్కు నందు అల్కాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకలలో ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి, రామకృష్ణ పురం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న. నిర్మాలా గణేష్, రామకృష్ణాపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, రేణుక,గాయత్రి కాలనీలోని మహిళలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ల సేవలను గుర్తించాలి



**విశ్వంభర,ఎల్బీనగర్:** సీనియర్ సిటిజన్ల సేవలను గుర్తించాలని ఇందిరా నగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పి ఎస్ రామం అన్నారు. ఇంటర్నేషనల్ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఆర్కే పురం డివిజన్ ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా సీనియర్ సిటిజన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 ఏళ్ల పైబడిన వారందరినీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్‌లు దిక్సూచి లాంటివారని వారి సేవలు, సలహాలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంగోపాల్, సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు.

## లయన్ రామచంద్రరావుకు ఘన సన్మానం



**విశ్వంభర, ఎల్బీనగర్:** గాంధీ జయంతి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రముఖ గాంధేయవాది, గాంధీ స్మారకనిది రాష్ట్ర అధ్యక్షుడు, భూదాన ఉద్యమ నాయకులు భూదానం సుబ్బా రావుచే డాక్టర్ లయన్ సంతాపూర్ రామచంద్ర రావుకి సన్మానం చేశారు . అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ తను చేసిన సామాజిక సేవలో భాగంగా సన్మానాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అధ్యక్షులు రామకృష్ణ, ఫిజిక్స్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## చిత్ర లేఔట్‌లో గాంధీ జయంతి వేడుకలు



**విశ్వంభరా, ఎల్బీనగర్:** ఆర్కేపురం డివిజన్ చిత్రా లేఔట్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన అసోసియే షన్ సభ్యులు. కాలనీ అధ్యక్షులు పెండ్యాల నగేష్, కార్యదర్శి గోదా కృష్ణా రెడ్డి, కోశాధికారి సద్గుణ, గౌరవ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సల హాదారు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, కిషోర్ రెడ్డి,శరత్,శ్రీకాంత్ రెడ్డి, ఉమాకాంత్, సునయన,శ్రేయస్ రెడ్డి, ఆదితి పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన రవీందర్



**విశ్వంభరా, నాగర్‌కర్నూల్:** నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రవీందర్ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో సత్తా చాటి ఇంగ్లీష్ సబ్జెక్టు విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ సబ్జెక్టులో 76.77 మార్కులతో జిల్లాలోని మొదటి ర్యాంకు సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలలో టీజీటీ ఇంగ్లీషులో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగం చేస్తూనే డీఎస్సీకి ప్రిపేర్ అయ్యానని అని అన్నారు. దీంతో గ్రామస్తులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామన్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**విశ్వంభర, హనుమకొండ:** సుబేదారిలోని రామన్ హైస్కూల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు రామన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో, దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజిత మాట్లాడుతూ పూలని దేవతగా కొలిచే సంస్కృతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని,ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారని తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. రామన్ హైస్కూల్ కరస్పాండెంట్‌రాజేష్ కుమార్,డైరెక్టర్ పురుషోత్తం, మడికొండ బ్రాంచ్ ప్రిన్సిపాల్ స్రవంతి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగృతి మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



**విశ్వంభర, హనుమకొండ :** భీమారం లోని జాగృతి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను విద్యార్థులచే నిర్వహించినట్లు జాగృతి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెల్ది మహేందర్ యాదవ్ తెలిపారు. అనంతరం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి కళాశాల ప్రాంగణంలో ఆటపాటలతో, దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థినిలకు తెలియజేశారు. ప్రిన్సిపాల్ ఉమాపతి రావు మాట్లాడుతూ పూలని దేవతగా కొలిచే సంస్కృతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారని తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్లు ఎల్ది రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు శ్రీదర్ల కుమారస్వామి, ఆకనపెల్లి చిరంజీవి వీరాచారి, నరేష్, తదితరులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజేషన్ కిట్ల పంపిణీ



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో బుధవారం 48 మంది పారిశుద్ధ కార్మికులకు చైర్మన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, శానిటైజేషన్ కిట్లను అందించారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మున్సిపాలిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ, శెట్టిమల్ల చెన్నకేశవులు, మాండం దివ్య శ్రీకాంత్, మున్సిపల్ అధికారి ఎల్లయ్య, రామకృష్ణ, సాయి మున్సిపాలిటీ సిబ్బంది కార్మికులు, పాల్గొన్నారు.

## గ్రామాన్ని మద్యం రహితంగా తీర్చిదిద్దాలి



**విశ్వంభర, షాద్ నగర్ :** గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ యువకులు ఏకతాటి నిర్ణయంతో వెలి జర్ల గ్రామ కార్యదర్శికి యాదయ్య, స్పెషల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. యువకులు మాట్లాడుతూ ఉదయం 4 గంటల నుండి మొదలుకొని రాత్రి 12:00 వరకు మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని, సమయపాలన పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అధికారుల అండదండలతో మద్యం విక్రయాల నిర్వాహకుల అరాచకాలు తీవ్రతరంగా మారాయని యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లకు మద్యం విక్రయించవద్దని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న వాటికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో పుట్టగొడుగుల రోజుకో బెల్ట్ షాపులు పుట్టుక వస్తున్నాయని, పరిమితికి మించి గల్లీ కో బెల్ట్ షాప్ యదేచ్ఛగా కొనసాగుతున్నాయని, మధ్యతరగతి కుటుంబాలకు నష్టం జరుగుతుంది.

# గాంధీభవన్ వద్ద 317 జీవో బాధితుల నిరసన

### ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని డిమాండ్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ గాంధీభవన్ వద్ద 317 జీవో బాధితులు బుధవారం నిరసన చేపట్టారు. గాంధీభవన్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ఉద్యోగులు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపై బైఠాయించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన చేశారు. భారీగా గాంధీ భవన్ వద్దకు తరలివచ్చిన 317 జీవో బాధితులు జీవో 317కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుమారు 27 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు మూడేళ్లుగా అరిగోస పడుతున్నట్లు తెలిపారు. జీవో 317పై ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఈ సమస్యను పరిష్కారిస్తామని చెప్పిన విషయాన్ని నిరసనకారులు గుర్తుచేశారు. ఈ జీవోకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు గతంలో ఇచ్చిన హామీలను నిరసనకారులు ప్లకార్డులపై ప్రదర్శించారు. అధికారంలోకి వచ్చి పది నెలలు అయినా తమ సమస్యను పరిష్కరించలేదని, దీనిపై కమిటీ వేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాలోగా కాంగ్రెస్ ఇచ్చిన నిలబెట్టు కోవాలని కోరారు. 317 జీవోపై ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన నేపథ్యంలో గాంధీ విగ్రహం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. నిరసనకారులకు పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

## గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు





**విశ్వంభర, నల్గొండ:** త్రిపురారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయ ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘం, అలాగే టిఆర్ఎస్ నాయకులు వారి వారి ఆధ్వర్యంలో పలుచోట్ల గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గాంధీ జయంతి తో పాటుగా లాల్ బహదూర్ శాస్త్రి యొక్క జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా ఆవశ్యకతను నెలకొని ఉందని, ఈ మహాత్ముల త్యాగ ఫలితం వారు చేసిన కృషి చెప్పలేనిదని భవితరాల ను బానిసత్వ సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి వారు చేసిన కృషి శ్రమ ఫలితం ఈ ప్రశాంత వాతావరణంలో మనం ఇలా స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామంటే దాని వెనుక వారి కృషి అమోఘం అని అన్నారు. అలాంటి మహనీయులను ఎప్పటికీ వారు చేసిన త్యాగ ఫలితాలను వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఉద్యోగస్తులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నాజర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, రాపోలు రాజశేఖర్, మహమ్మద్ రిజ్వాన్, కామటికారి శివ, ఉదయ్, కళ్యాణ్, శేఖర్, నరసింహ, రమేష్, చిత్తరంజన్ దాస్ మున్ని తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ స్ఫూర్తితో లౌకిక భారతదేశాన్ని నిర్మించుకుందాం

### పాలస్తీనా పై ఇజ్రాయిల్ అమానుష దాడిని ఖండిద్దాం




**విశ్వంభర, మహబూబ్ నగర్:** మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని గడియారం చౌరస్తాలో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (AIPSO) ఆధ్వర్యంలో గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కందాల రామకృష్ణ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్రోద్యమానికై జీవితాన్ని ధారా పోషిన గాంధీ గారు శాంతి అహింసా పరమత సహనాన్ని నిరంతరం కొనసాగించారని తెలిపారు. అహింసా మార్గంలో ఈ దేశానికి స్వతంత్రం సిద్ధించిందని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు మతవిద్వేషాలు రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకునే శక్తులు రాజకీయ అధికారంలోకి వచ్చాయని ఆయన ఆవేదన వెలిగించారు. అత్యున్నత పార్లమెంట్ సభ్యులుగా ఉన్నవారు కూడా గాంధీ గారిని హత్య చేసిన ఉన్మాది నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా వర్ణించడం సిగ్గుచేటని తెలిపారు. గాంధీ గారు కలలుగన్న భారతదేశము మతసామరస్యము, లౌకిక విలువలు కలిగినదిగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ దేశంలో మతసామరస్యం కొరకు పాటు వాడడమే గాంధీ గారికి నిజమైన నివాళులు అని ఆయన పిలుపునిచ్చారు. AIPSO మహబూబ్నగర్ జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి ఖలీల్ మాట్లాడుతూ గాంధీజీ జీవిత కాలంలో పాలస్తీనా ప్రజల వైపు నిలబడ్డారని, పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండాలని అనేక సందర్భాలలో ప్రకటించారని గుర్తు చేశారు. వర్తమాన ప్రపంచంలో పాలస్తీనపై ఇజ్రాయిల్ అమానుష దాడులను కొనసాగిస్తుందని ఆయన ఆవేదన వినిపించారు. పాలస్తీనా ప్రజల పోరాటాన్ని సంఘీభావంగా భారత ప్రజానికమంతా నిలబడాలని, గాంధీ ఆశయాలు కూడా ఈ విషయాన్ని బోధిస్తున్నాయని ఆయన తెలిపారు. టి ఎఫ్ టి యు మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి. విజయ కుమార్ మాట్లాడుతూ లౌకిక భారతదేశం నిర్మించడం, మత సామరస్యంకై పాటుపడడం, భారత పాలకులు పాలస్తీనకు అనుకూలంగా అంతర్జాతీయ వైఖరి ప్రకటించే టట్లు ఒత్తిడి తీసుకురావడం మన కర్తవ్యం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ టి యు నాయకులు జలాల్ పాషా, బాలకృష్ణ, కృష్ణయ్య, లక్ష్మణ్ నాయక్,మైనార్టీ నాయకులు గులాం మహమ్మద్, మహమ్మద్ రఫీ,యువజన సంఘం నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**విశ్వంభర, పరిగి:** సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించవచ్చని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం పరిగి పట్టణంలో ఎస్సై సంతోష్ కుమార్ దుకాణ సముదాయ యజమానులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. రోజురోజుకు సీసీ కెమెరాల ప్రాధాన్యత పెరుగుతుందని నేర పరిశోధన నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమన్నారు. సీసీ ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించి దోషులను పట్టుకోవచ్చని తెలిపారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలలో వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. నేర నియంత్రణ కల్పించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**విశ్వంభర, వికారాబాద్ :** శాంతి, అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన ఘనుడు మహాత్మా గాంధీ అని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఈ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని, ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది, ఏఆర్ , క్యూఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాణా తయారీ యూనిట్ ప్రారంభం



**విశ్వంభర,షాద్‌నగర్:** మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కూరగాయల వ్యర్థాల నుండి వర్మి కంపోస్ట్, కోళ్ల పెంపకం, చేపలు పెంపకానికి ఉపయోగపడే దాణ తయారీ (ప్రాసెసింగ్ యూనిట్) ప్రయోగాత్మకంగా షాద్ నగర్ మున్సిపాలిటీలో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. షాద్ నగర్ పురపాలక సంఘం కమిషనర్ వెంకన్న , మున్సిపల్ చైర్మన్ నరేందర్ , వివిధ వార్డుల కౌన్సిలర్సు, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి నివాళులు



**విశ్వంభర,ములకలపల్లి :** మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు. వారు మాట్లాడుతూ సత్యం, అహింస, న్యాయం వంటి మహాత్మ గాంధీ విలువలను గుర్తు చేశారు. గాంధీ గారి అడుగుజాడల్లో నడిచి, శాంతి, సమానత్వం, ఐక్యత కోసం కృషి చేయాలన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం



**విశ్వంభర, కుల్కచర్ల:** గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బందిని పూలమాలలు వేసి శాలువాతో సన్మానించారు. డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి మాటాడుతూ.. గ్రామ పరిసరాల పరిశుభ్రతలో పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమని అన్నారు. డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్, గ్రామ పెద్దలు రామచంద్రయ్య, కృష్ణయ్య గౌడ్, రవి చందర్, రామ్ రెడ్డి, ఎల్లయ్య, వెంకటేష్, ఆంజనేయులు, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

**విశ్వంభర, జయశంకర్ భూపాలపల్లి జిల్లా :** ముద్దుల పల్లి గ్రామంలో పిచ్చికుక్క కాటుకు గురైన గేదెలకు, ముందస్తుగా మిగిలిన గేదెలకు కలిపి సుమారు 220 గేదెలకు రేబిస్ నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కళ్యాణ్, లక్మణ్, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు. కుక్కకాటుపై నిర్లక్ష్యం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలని పాడి రైతులకు అవగాహన నిర్వహించారు.

## స్వైర విహారం చేస్తున్న కుక్కలు, కోతులు

### భయంతో హడలిపోతున్న ప్రజలు



**విశ్వంభర, చింతపల్లి:** చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామంలో రోజు రోజుకు కుక్కలు, కోతుల బెడద ఎక్కువైంది. దీంతో ప్రజలు వీధులలో తిరగాలంటేనే హడలిపోతున్నారు. కుక్కలకు తోడు కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇళ్లల్లో ఉన్న వస్తువులను పాడు చేయడమే కాకుండా అదిలిస్తే మహిళలపై విరుచుకుపడుతున్నాయని గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇళ్ళ నుండి బయటకు రావాలంటే భయం గ్రామంలో చీకటి పడిన తరువాత బయటకు రావాలంటే ఎక్కడ కుక్కలు కరుస్తాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈసమస్యను పరిష్కరించాలని ఇటీవల గ్రామంలో ఒకేసారి కుక్కలు పలువురిని గాయపరిచాయని, కుక్కకాటుకు గురై ప్రభుత్వ వైద్యశాలలో టీకాలు వేయించుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో పున్న భీమేశ్వర్, గుర్రం విష్ణు పల్లపు ఈశ్వర్, కంబాలపల్లి నరేష్, నడింపల్లి శ్రీనివాస్, గండికోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి



**విశ్వంభర, ఆమనగల్లు :** గాంధీజీ 155 వ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ కలిసి కడ్తాల్, ఆమనగల్లు, కల్వకుర్తి మండల కేంద్రాల్లోని మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన సూచించిన శాంతియుత మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మండల అధ్యక్షుడు జగన్, అప్పం శీను, బెంగాలీ ప్రసాద్, కృష్ణ నాయక్, రహీం, అలీమ్, బిచ్చ నాయక్, ఖాదర్ వసుపుల శ్రీశైలం, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ చేకూరి వెంకటేష్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం



**విశ్వంభర, కొత్తూరు :** మహాత్ముని సేవలు మరువలేనివి అని తాజా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ మాజీ ఎంపీపీ మాట్లాడుతూ, సత్యం, సామరస్యం, సమానత్వం సిద్ధాంతాలతోనే గాంధీజీ జీవితం నడిచిందని, గాంధీజీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్, చిల్కమర్రి నరసింహ, కర్రోళ్ల సురేందర్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, మాజీ ఉపసర్పంచ్‌లు దశరథ్ నాయక్, నరసింహా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోవిందు నాయక్, తుప్పర రమేష్, బోకుల రాజు,అంజి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివాని డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు




**విశ్వంభర, హనుమకొండ:** భీమారం రామారంలోని శివాని డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులచే బతుకమ్మ సంబరాల కార్యక్రమంను అట్టహాసంగా నిర్వహించినట్లు శివాని డిగ్రీ కళాశాలల డైరెక్టర్ సురేష్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత తెలియజేయడం కోసం కళాశాలలో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శివాని విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి గౌడ్, శివాని కళాశాలల డైరెక్టర్లు సురేందర్ రెడ్డి చంద్రమోహన్ గౌడ్, రాజు కుమార్,రమేష్,మురళీదర్, సంతోష్ రెడ్డి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు కొనుగోలు



**విశ్వంభర, కల్వకుర్తి:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జయప్రకాష్ నడ్డా పిలుపు మేరకు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులు చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీన దేశవ్యాప్తంగా బిజెపి నాయకులు కార్యకర్తలు సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ గారికి ఘనంగా నివాళులర్పించి అనంతరం చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని పార్టీ ఆదేశించిందని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేతను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, రవి గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ధ్వంసమైన గాంధీ విగ్రహానికి పూర్వాకృతి



**విశ్వంభర,నార్కట్‌పల్లి:** స్థానిక గ్రంథాలయం ఆవరణలో నెలకొలిపిన జాతిపిత విగ్రహం కొన్ని సంవత్సరాలక్రితం, గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసారు. ఆ స్థితిలో ఉన్న గాంధీ విగ్రహన్నీ యువ నాయకుడు కాంగ్రెస్ నార్కట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ తన స్వహస్తాలతో మహాత్ముని విగ్రహానికి మరమ్మతు చేసి రంగులు వేయడంతో నిండైన విగ్రహంగా రూపుదిద్దుకుంది. గాంధీ జయంతి రోజు బాపుజీకి నివాళులర్పించడానికి వచ్చిన పట్టణ ప్రజలు ఈ దృశ్యం చూసి హర్షం వ్యక్తం చేసారు. యువ నాయకుడు భరత్‌ను అభినందించారు. భరత్ నేటి యువతకు ఆదర్శం అని కొనియాడారు.

## కేటీఆర్ పై కొండా సురేఖ చేసిన ఆరోపణలు వెంటనే ఉపసంహరించాలి

### మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి: దేవి ప్రసాద్



**విశ్వంభర,హైదరాబాద్:** కేటీఆర్ పై కొండా సురేఖ చేసిన ఆరోపణలు వెంటనే ఉపసంహరించాలి అని మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూసినీ రంగంలో ఉన్న మహిళా నటుల పై కొండా సురేఖ చేసిన ఆరోపణల పై సినీరంగ పెద్దలు స్పందించాలి అని మూసీ, హైడ్రా వలన వచ్చిన ప్రజా వ్యతిరేకత ను ప్రజల దృష్టి మళ్లించడానికి చేస్తున్న హైడ్రామా ను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు.సహజంగా రాజకీయాలకు దూరంగా ఉండే సిని ప్రముఖుల పట్ల ఇలాంటి వ్యాఖ్యల పై కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా సోనియా స్పందించాలి అని అన్నారు.కొండ సురేఖ ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి అని కాంగ్రెస్ చేస్తున్న దురాఘాతాల పై ప్రజాస్వామిక ముసుగు లో ఉన్న మేధావులు స్పందించాలి అని అన్నారు.

## గాంధీజీ ఆశయసాధనకు కృషిచేయాలి



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్ అడిక్మెట్ బౌద్ధ నగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి, అమావాస్య అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న టి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో ముందుకు సాగాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అన్ని దానాల కన్న అన్న ప్రసాద వితరణ గొప్పది అని ఆయన అన్నారు. పది మందికి అన్నప్రసాద వితరణ చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ కార్పొరేటర్ గందే శైలజ , కటకం శ్రీనివాస్, అధ్యక్షుడు వీరేందర్ గుప్త , సతీష్ గుప్త ,యూత్ ప్రెసిడెంట్ కట్ట రవి కుమార్, సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు బెల్దే రవి కుమార్ గుప్త, ప్రభాకర్ గుప్త, శ్రీనివాస్ గుప్త, కోశాధికారి గూడ శ్రీనివాస్ గుప్త, వెంకటేశ్వర్ రావు , సుధాకర్ గుప్త, బాబు , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**విశ్వంభర, తలకొండపల్లి,** అక్టోబర్ 2 తలకొండపల్లి మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మం డల కేంద్రంలో జయంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రె స్ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. వెల్జాల్ గ్రామంలోని సాయిబాబా గుడిలో మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ నాయ కులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, అజీమ్, వేల్జాల్ మాజీ ఎంపీటీసీ మల్లెకేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి నర్సింలు, ఎంఏ అజీజ్, కున రవికుమార్,. శ్రీనివాసులు,రవీందర్ యాదవ్, రాములు, యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, నూకం శేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబరాల్లో విభ అక్షయ యాదవ్, తన్వీ అవనిక యాదవ్‌లు విశ్వంభర, ఎల్బీనగర్



బడంగ్పేట్ లోని సీతా మెడోస్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకల్లో చిన్నారి చీలా శ్రేయాన్ని గుప్త



# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెంపు

- నగరంలో ప్రతి ఒక్కరూ విధిగా ఏర్పాటు చేయాలి
- సీవరేజీ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతల డ్రైవ్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం

**విశ్వంభర, హైదరాబాద్ :** మహా నగరంలోని ప్రతి ఇంటి యజమాని విధిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుని, వర్షపు నీటిని భూమిలో ఇంకేలా చేసి భూగర్భ జలాల పెంపుకు సహకరించాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ మహా నగరంలో సీవరేజీ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతలపై జలమండలి నిర్వహించనున్న స్పెషల్ డ్రైవ్ ప్రచార రథాన్ని మంత్రి బుధవారం మెహిదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆస్పత్రి ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీవరేజీ ఓవర్ ఫ్లో నివారణ, వాటర్ హార్వెస్టింగ్ కోసం జలమండలి నిర్వహించనున్న ఈ స్పెషల్ డ్రైవ్‌కు నగరవాసులంతా సహకరించి విజయవంతం చేయాలని సూచించారు. వర్షపు నీటిని వృథా చేయకుండా, పునర్వినియోగించుకోవాలని తెలిపారు. ఇందుకోసం ప్రజలు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత రాకుండా, ఖాళీ ప్రదేశాల్లో , ఇంటి ఆవరణలో వాటర్ హార్వెస్టింగ్ పిట్‌లను ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు అవసరమైతే జలమండలి సాంకేతికపరంగా సహాయాన్నందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జలమండలి ఎండీ అశోక రెడ్డి మాట్లాడుతూ హైదారాబాద్ నగరాన్ని సీవరెజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ గా మార్చాలనే లక్ష్యంతో ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి రూపకల్పన చేశామని వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ప్రధానంగా దీర్ఘకాలికంగా ఉన్న సీవరేజ్ సమస్యల నివారణ, ఇంకుడు గుంతల నిర్మాణం అంశాలపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జలమండలి ఈడి మాయంక్ మిట్టల్, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం.. జలమండలికి చెందిన ఆపరేషన్ అండ్ మెయింటేనెన్స్ అన్ని కార్యాలయాల్లో స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు



జలమండలి స్పెషల్ డ్రైవ్ ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ అనిల్ తదితరులు

## ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామ సభ

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనులను గుర్తింపు కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కుటుంబాలు, సన్న చిన్నకారు కుటుంబాలకు చెందిన రైతుల ఉపాధి హామీ పథకంలోని 266 పనుల గురించి వివరించారు. అక్టోబరు 03 నుంచి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల గురించి ప్లానింగ్ టీమ్స్ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పనులను గుర్తింపు కార్యక్రమం వారంరోజులు నిర్వహించి రెండవ గ్రామ సభలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ పాలకమండలి నుంచి అమోదం పోందటం జరుగుతుందని హాజరైన ప్లానింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్, ఏపీఓ బి రమేష్ గౌడ్, టీఏలు ఏ మల్లేశం, జె యాదిరెడ్డి, డి శ్రీశైలం గౌడ్, డి నిర్మల, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరిద్దాం



**విశ్వంభర, కడ్తాల్:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గాంధీజీ ఆశయాలు ఆలోచనలను అమలు చేసి చూపించారని ఆ దిశలోనే చేసిన పోరాటానికి తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జిల్లా డిసిసిబి డైరెక్టర్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా లు అన్నారు. కడ్తాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ హాజరయ్యారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవ్, గౌరవ అధ్యక్షుడు గంప శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బి. రామకృష్ణ గుప్తా, ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షుడు బి. రవీందర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వైస్ ఎంపీపీ ఆనంద్, దోనాదుల మహేష్, మాజీ సర్పంచ్ బిక్య నాయక్, గూడూరు భాస్కర్ రెడ్డి, చేగూరి వెంకటేష్, పాలాది ఆంజనేయులు, శేఖర్, వీరేష్, గుద్దేటి సాయి, వంశీ, కిరణ్, జూలూరి రమేష్, శరత్, లాయఖ్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్న ప్రసాదం



**విశ్వంభర, హైద్రాబాద్:** వాసవి అన్నపూర్ణ సేవా సంస్థ లాల్ దర్వాజ, గౌలిపుర వారు ప్రతి నెల నిర్వహించే అమావాస్య అన్నప్రసాద కార్యక్రమములో భాగంగా బుధవారం పితృ అమావాస్యను పురస్కరించుకొని గౌలిపుర బతుకమ్మ బావి వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పరమశివునికి విశేష పూజలు, రుద్రాభిషేకం చేసారు. అనంతరం అన్నిదానాలలో కెల్ల అన్నదానం ముఖ్యం అందులో అమావాస్య రోజు శివునికి చాలా ప్రీతికరమైన రోజు ఇలాంటి పుణ్యకర్యం గత 56 నెలలుగా దాతల సహకారంతో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంస్థ అధ్యక్షులు శ్రీరాం కోటయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి శ్రీధర, మల్లికార్జున్ గుప్త, కోశాధికారి ఇరుకుల్ల బిక్షపతి గుప్తా, జాయింట్ సెక్రటరీస్ కొల్కూరి నర్సింలు గుప్త, బెజుగం చంద్రమోహన్ గుప్తా, సభ్యులు పడకంటి వెంకటేశం ముక్క శేఖర్ గౌరిశెట్టి విశ్వనాదం, మాశెట్టి వెంకటేశం, బొలిశెట్టి శ్రీనివాసరావు, రాఘవేంద్ర, దొంతి ప్రకాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**విశ్వంభర, వికారాబాద్:** భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చుని, స్వచ్ఛత కు పేరుగాంచిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలలో గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరానాన్ని పరిరక్షించాలన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ , ఆర్ డి ఓ వాసు చంద్ర ,జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ, శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ఎస్సి కార్పోరేషన్ బాబు మోజేష్ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో గాంధీ జయంతి వేడుకలు



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో జయంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు. వెల్జాల్ గ్రామంలోని సాయిబాబా గుడిలో మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, అజీమ్, వేల్జాల్ మాజీ ఎంపిటీసీ మల్లెకేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి నర్సింలు, ఎంఏ అజీజ్, కున రవికుమార్,.శ్రీనివాసులు,రవీందర్ యాదవ్, రాములు, యాదగిరి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, నూకం శేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ఘనంగా గాంధీ జయంతి



**విశ్వంభర, హైదరాబాద్:** మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చేసిన త్యాగాల గురించి వివరించారు. వారితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్టేట్ అధ్యక్షులు మిద్దెల జితేంద్ర, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర సెక్రెటరీ కొదుమూరి దయాకర్ రావు, రెడ్ క్రాస్ అధ్యక్షులు బుక్క ఈశ్వరయ్య, అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఫజల్, సేవాదళ్ కార్యవర్గము, జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**విశ్వంభర, హైదరాబాద్:** ఆర్టీసీ కాలనీ హనుమాన్ ప్రాంగణంలో గురువారం నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆర్టీసీ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఆర్టీసీ కాలనీ అభివృద్ధి కమిటీ, శక్తి యూత్ సభ్యులు, భవాని మాత సేవ సమితి అధ్యక్షులు మల్చలం మురళి తెలిపారు. ప్రతి సభ్యులు ప్రతిరోజు పాల్గొనాలని అన్నారు.

# వరంగల్‌లో ఫార్మసీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
### ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విశ్వంభర, హైదరాబాద్:** వరంగల్‌లో ఓ యువతిపై సామూహిక అత్యాచార ఘటన కలకలం రేపింది. ఆలస్యంగా వెలుగుచూసిన ఆ ఘటనలో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నగర శివారులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఫార్మసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వసతి గృహంలో ఉంటోంది. గత నెల 15న యువతికి పరిచయం ఉన్న యువకుడు మాట్లాడాలని కారులో ఎక్కించుకున్నాడు. అప్పటికే అందులో ఉన్న మరో ఇద్దరు యువకులు ఉన్నారని తాను రానని చెప్పినా బలవంతంగా తీసుకెళ్లాడు. వరంగల్ కూరగాయల మార్కెట్ సమీపంలోని ఒక లాడ్జి మొదటి అంతస్తులో గది తీసుకున్నారు. అక్కడ యువతికి బలవంతంగా మద్యం తాగించి సామూహిక హత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు భయంతో ఈ విషయం ఎవరికీ చెప్పలేదు.

**కుటుంబ సభ్యులకు విషయం చెప్పిన బాధితురాలు** : ఇటీవల పరీక్షలు ముగియడంతో ఇంటికెళ్లిన బాధితురాలు ఇంట్లో వారికి ఈ విషయం చెప్పింది. మంగళవారం తల్లితో కలిసి వరంగల్ పోలీసు కమిషనర్‌ను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. కమిషనర్ సూచనల మేరకు మంగళవారం ఇంతేజార్‌గంజ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఇంతెజార్ గంజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు చెప్పిన వివరాలను అనుసరించి ఆమెను నిర్బంధించిన కూరగాయల మార్కెట్ సమీపంలోని లాడ్జిలో సీసీ ఫుటేజీలను పరిశీలించారు. అక్కడ నిందితుడు ఇచ్చిన ఆధార్ కార్డ్ ఆధారంగా దర్యాప్తు చేశారు.

**మరో నిందితుని కోసం గాలిస్తున్న పోలీసులు** : ఆధార్ సాయంతో బాధితురాలి మిత్రుడితో పాటు ఇంకొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఒకరిది భూపాలపల్లిగా గుర్తించారు. పరారీలో ఉన్న మరో యువకుడి కోసం గాలిస్తున్నారు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మూడో నిందితుడిని కూడా త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బాధితురాలని వైద్యసాయం నిమిత్తం భరోసా కేంద్రానికి తరలించారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఇంతెజార్ గంజ్ పీఎస్ సీఐ శివకుమార్ తెలిపారు. మరోవైపు నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. ఇలాంటి కేసుల్లో దర్యాప్తు వేగంవంతం చేసేందుకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయాలని సూచించారు.

# మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేయాలి

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి



గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తదితరులు

**విశ్వంభర, హైదరాబాద్:** భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేసినపుడే ఆయనకు నిజమైన నివాళులర్పించినట్టని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీజీ 155వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ అమ్రపాలి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ సత్యాగ్ర హమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడిన మహాత్మడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని అహింసా మార్గంలో పయనించాలని సూచించారు. దేశంలో దారిద్ర్య నిర్మూలనకు, సామా జిక సమానత్వం కోసం కృషి చేశారని, దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీ పాత్ర కీలకమని వివరించారు. మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ అహింస, సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడలలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, ఈ దిశగా నేటి యువత ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరముందని ఆమ్రపాలి పిలుపునిచ్చారు. అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు, జాయింట్ కమిషనర్ కులకర్ణి, చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఓ ఎస్ డి వేణుగోపాల్, ఏఎంసీలు రమణ, శారద, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## పోలెపాక ఎల్లయ్య మృతికి సంతాపం



**విశ్వంభర, ఆత్మకూరు (ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పారుపల్లి గ్రామంలో బుధవారం మరణించిన పోలేపాక ఎల్లయ్య మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000లు ఆర్థిక సాయం మృతుని కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, బీఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, దుంపల కిషన్ రెడ్డి, దుంపల సురేందర్ రెడ్డి, అముదాల సత్తి రెడ్డి, పారుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత గాంధీజీ



**విశ్వంభర, సికింద్రాబాద్:** గాంధీ జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా అర్పించారు. అనంతరం చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో స్వచ్ఛ ధనం కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులతో శ్రమదానం చేశారు. అనంతరం కార్పొరేటర్ కార్యాలయ వద్ద పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అనే సామాన్య వ్యక్తి మహాత్ముడిగా ఎదిగిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అహింసా ఆయుధంతో బ్రిటీషర్లను దేశం నుంచి తరిమికొట్టిన యోధుడని దేశానికే కాకుండా యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాత అని జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, స్వామి (డబ్బ్యా) కల్లూరి శ్యామ్, పారిశుధ్య కార్మికులు, పలు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ ఆత్మకూరు(ఎం) కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ ఏపీఓ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పటుత్వం సాధించినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె రాములు నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టీఏ దంతూరి శ్రీశైలం గౌడ్, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, వీబీకే ఎన్ సరిత, ఆశాకార్యకర్త ఆర్ రజిత, గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి స్వామి, ఆఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందజేత



**విశ్వంభర, నిజామాబాద్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అరుంధతి నగర్ కి చెందిన వైష్ణవి గత కొద్దీ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. స్థానిక కాంగ్రెస్ నాయకుల సమాచారంతో విషయం తెలుసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి వారికి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల రూపాయల ఎల్‌ఓసీని వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మరోసారి సంగారెడ్డిని ముంచెత్తిన వరద

## అర్ధరాత్రి ఏకధాటిగా కురిసిన భారీ వర్షం

**విశ్వంభర, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోసారి సంగారెడ్డిలోని పలు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో ఏకధాటిగా రెండు గంటలలో పది సెంటీ మీటర్ల వర్షం కురిసింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నేషనల్ మార్టు సమీపంలో రోడ్డుపై వరద నీరు భారీగా చేరింది. అదే సమయంలో రోడ్డుపై వెళ్తున్న ఆర్టీసీ సూపర్? లగ్జరీ బస్సు వరద నీటీలో చిక్కుకుంది. బస్సులో నుంచి ప్రయాణికులు బయటకు రావడానికి తీవ్ర అవస్థలు పడ్డారు. జిల్లాలోని పలు అపార్టుమెంట్?లలో వరద నీరు చేరడంతో మోటార్లు పెట్టి వరద నీటిని బయటకు పంపే ప్రయత్నాలు చేశారు. సెల్లార్?లో పార్క్ చేసిన వాహనాలు సైతం వరద నీటీలో మునిగి పోయాయి. ద్విచక్రవాహనాలు వరదనీటీలో కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఓ ద్విచక్ర వాహనం వరదలో కొట్టుకుపోగా దాన్ని కాపాడుకునేందుకు ఇద్దరు యువకులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. వరద ప్రవాహం వేగంగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

## ఘనంగా మహాత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ సేవ మహా యజ్ఞం 2024 అక్టోబరు 2 మహాత్మా గాంధీకి మరియు మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీకి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పూల మాలాంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞ జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బందారు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగానీ శ్రీహరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, భూతు అధ్యక్షుడు సహదేవ్, గడ్డం స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

# కూల్చివేతలతో ఎవరూ ఆందోళన చెందొద్దు: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్.బి.నగర్:** ఎల్.బి.నగర్ శాసన సభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం చైతన్యపురి, కొత్తపేట డివిజన్ పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాలైన భవాని నగర్, ద్వారాకపురం, గణేష్‌పురి కాలనీ, ఇంద్ర నగర్, ఫణిగిరి కాలనీ, మారుతీ నగర్, వినాయక నగర్, సత్యనగర్ కాలనీలలో నివసిస్తున్న వారితో తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కూల్చివేతల విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అధికారులను ఏ ఒక్క ఇంటిని ముట్టుకొనియమని అన్నారు. ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని, నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని, నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసి నీళ్లను త్రాగేవారని, రాను రాను మురికి కూపంగా మారిందని, నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని, మూసి బెడ్లపై 3600 కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్ల ను ఏర్పాటు చేశామని తెలిపారు. అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని, మూసి బౌండరీలను బఫర్ జోన్లను మేము నిర్ణయించలేదని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ కి నేను 50 మీటర్ల బఫర్ జోన్ నిర్ణయిస్తే చాలామంది ఇండ్లు కోల్పోతారని తెలియజేయగా దానిని నిర్ణయం వెనక్కి తీసుకున్నారని తెలిపారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని, 2013 పార్లమెంట్ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతల కార్యక్రమాన్ని అడ్డుకుంటాం అని తెలిపారు. ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుదమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి, కొత్తపేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, చైతన్యపురి డివిజన్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు త్రివేది, పవన్, కడియం మోహన్ రాజ్, రమణా రెడ్డి, అజయ్, లక్ష్మి నారాయణ, తులసి కృష్ణ గౌడ్, అనంత్, రమేష్, అజయ్, వెంకట్, ప్రసాద్, కాశి, వేణు, సిద్దు, సతీష్, విజయ్, నాగరాజు, జలంధర్, నరేష్ పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన గాంధీజీ



**విశ్వంభర, సికింద్రాబాద్:** సికింద్రాబాద్ ఎంజి రోడ్‌లో గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు సీతాఫల్మండి డివిజన్ అంబాల రాజేశ్వర్ పాల్గొన్నారు. మహాత్మాగాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరి సరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్ట ణాలలో, గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు బిజెపి ప్రముఖులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**విశ్వంభర, సికింద్రాబాద్:** సికింద్రాబాద్ ఎంజి రోడ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు సీతాఫల్‌మండీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణాలలో, గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. జిల్లా ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రముఖులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహమే ఆయుధంగా గాంధీజీ పోరాటం



**విశ్వంభర, చేవెళ్ల:** సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సత్యవ్రతం, నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం బాపు జీవన విధానం. ఈ జీవన విధానంతో ఎవరైనా మారుతారు. బాపూజీ చూపించిన మార్గంలో నడుస్తూ, ఆయన అవలంభించిన జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబిస్తే దేశంలో నేరాలు ఉండవు. అవినీతి, అరాచకాలు ఉండనే ఉండవు. మనమందరం గాంధీజీ ఆచరించి చూపించిన మార్గంలో నడుస్తూ దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితులను గాడిలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అదే అసలైన స్వతంత్ర భారతం అని అన్నారు. ఆగిరెడ్డి, దేవర వెంకటరెడ్డి, ప్రతాప్ రెడ్డి వసంతం, ప్రజా,ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## మితవాదిగా ఉద్యమం సాగించిన మహనీయుడు గాంధీ



**విశ్వంభర, వనస్థలిపురం:** వనస్థలిపురం కాంప్లెక్స్ ఆవరణలో లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే వరకు విశ్రమించకుండా మితవాదిగా ఉద్యమం సాగించిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ రాజకీయ పదవులు స్వీకరించకుండా ఉద్యమ స్ఫూర్తియే నాకు ప్రధానం అన్నాడు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఇదే రోజు కావడం విశేషం అన్నారు. ప్రెసిడెంట్ విట్టదూరయ్య సెక్రటరీ నందకిషోర్ ట్రెజరర్ మల్లికార్జున రావు జాయింట్ సెక్రటరీ రామారావు డైరెక్టర్ శ్రీనివాసరావు సాయి మోహన్ జి నరసింహులు గుప్త శివ నాగేశ్వరరావు అచ్యుత రావు శ్యాంసుందర్రావు సతీష్ నవీన్ పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే మహిళా శక్తి

**మహదేవ్ పూర్, కాటారం మండలాలలో మహిళా శక్తి క్యాంటీన్లు**

**రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు**



**విశ్వంభర, జయశంకర్ భూపాలపల్లి:** మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండల కేంద్రంలోనీ కొమురం భీం సెంటర్ లోను, కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూజిమహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించ డంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయ ని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు. ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందు తూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహిం చడానికి దోహద పడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ అవినాష్, డీపీఓ నారాయణ రావు, మహాదేవపూర్ కాటారం మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ఘనంగా బాపూజీ, శాస్త్రీజీ జయంతి వేడుకలు



**విశ్వంభర, షాబాద్:** జాతిపిత మహాత్మా గాంధీ, భారత దేశ రెండవ ప్రధాని భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఆ పార్టీల నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. శాంతియుతంగా దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, దేశ అభివృద్ధికి పునాదులు వేసి నేటికీ ఆ ఫలితాలు అందే విధంగా చేసిన మాజీ ప్రధానమంత్రి బహుదూర్ శాస్త్రిలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి సాయిరాం గుప్తా, దండు రాహుల్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, గడ్డం కృష్ణమూర్తి గుప్తా, గడ్డం కిషోర్ గుప్తా, దండు కృష్ణ గుప్తా, కాంసెట్టి శ్రీశైలం గుప్తా, సంగమేశ్వర్ గుప్తా పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్:** నందనవనం భూపేష్ గుప్తా నగర్ శాఖ మహాసభ అనిత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే కవిత , ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులు తీసుకున్న అప్పులను 17 లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. ఎప్పుడో బ్రిటిష్ కాలంలో కొట్లాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మారుస్తూ 4 లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం జమిలి ఎన్నికల పేరుతోటి ఒకటే కార్డు ఒకటే మతం ఒకటే సారి ఎన్నికలు జరపాలని వాదనలు ముందు తీసుకొస్తున్నారు. అలాంటి చట్టాలు వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల్లో ఐక్యత దెబ్బతీయడం కోసం, భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులని భారత రాజ్యాంగాన్ని మార్చటానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళల పైన నిత్యం అత్యాచారాలు, దళితుల పైన దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను, హామీలను అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో పిల్లలకు నాణ్యతమైన విద్య అందించాలని, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలందరికీ వైద్యం సేవలు అందేటట్లు సంబందిత అన్ని రకాల డాక్టర్స్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, సిబ్బందిని పెంచాలని, విద్య వైద్యం పైన ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రజలందరికీ సేవలు అందించాలని, ప్రైవేటు హాస్పిటల్ లో ప్రైవేటు స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇండ్లను తొలగించ వద్దని, భూపేష్ గుప్తా నగర్ లో ఉన్న చాపల చెరువు భూమిని అధికారులు సర్వే చేసి ప్రజలకు చూపించాలని, ప్రజలకు ఉపయోగ పడేటట్టు చూడాలన్నారు. కార్మికుల హక్కుల కోసం పేద ప్రజల హక్కుల కోసం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా ప్రజల సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ శాఖ ప్రాంతంలో ఉన్న కాలనీ సమస్యలు అధ్యయనం చేసి పోరాటం చేయాలని తెలిపారు. ఇదే సందర్భంగా భూపేష్ గుప్తా నగర్ శాఖ కార్యదర్శిగా సభ్యులందరూ దండురాధను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శౌర వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెన్నారం మల్లేష్, పార్టీ సభ్యులు అంజమ్మ, సాలమ్మ,పద్మ, అనిత మంగమ్మ, బుచ్చమ, ఆదిలక్ష్మి లక్ష్మీదేవి, శాంతి కుమారి, పద్మ, ఈ అనిత, సీపీఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య పాల్గొన్నారు.

# నేటినుండే డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం: కలెక్టర్



**విశ్వంభర, నల్లగొండ:** వ్యక్తులకు ఆధార్ కార్డు ఉన్నట్లే కుటుంబానికి కూడా ఒక కార్డు ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు నిర్ణయించిందని ,ఇందులో భాగంగానే గురువారం నుండి పైలెట్ పద్ధతిన జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మున్సిపల్ వార్డు, ఒక గ్రామంలో సర్వేను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సర్వే బృందాలు శ్రద్ధతో, జాగ్రత్తగా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహించవద్దని ఆయన కోరారు. బుధవారం నల్గొండ లోని ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ కుటుంబ డిజిటల్ కార్డు సర్వే బృందాల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ఎన్నో పథకాలకు తప్పనిసరి అయిందని,ఇది వ్యక్తికి మాత్రమే ఉపయోగపడుతున్నదని, అలా కాకుండా కుటుంబానికి కూడా ఒక కార్డు ఎందుకు ఉండకూడదు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పైలట్ పద్ధతిన ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు . ఈ విషయమై కుటుంబ డిజిటల్ కార్డు అమలు చేస్తున్న రాష్ట్రాలలో రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల బృందాలు అధ్యయనం చేశాయని ఆయన తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డు సర్వే లో భాగంగా ముందుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక చిన్న మున్సిపల్ వార్డు,అలాగే చిన్న గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గురువారం ఉదయం 9 గంటలకు సర్వేను ప్రారంభించి 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఈ నెల 7 లోపు సర్వేను పూర్తిచేసి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. 150 గృహాలకు ఒక సర్వే బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో తహసిల్దార్ ,ఎంపీడీవో ,పట్టణ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో అందుబాటును బట్టి మండల అధికారులు, ఒక ఫోటోగ్రాఫర్ చొప్పున బృందంలో నలుగురు ఉంటారని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా ప్రతి కుటుంబానికి ఒక కార్డు ఇవ్వాలన్నది ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు. సర్వే నిర్వహించేందుకు సర్వే బృందాలకు ముందుగానే ఆయా గ్రామం, మున్సిపల్ వార్డుకు సంబంధించిన బేస్ డేటాను ఇవ్వడం జరుగుతుందని, దాని ప్రకారం సర్వే నిర్వహించాలని సూచించారు. ఆయా మున్సిపల్ వార్డులు, ఎంపిక చేసిన గ్రామంలో సర్వే నిర్వహించే విషయాన్ని ప్రజలకు ముందుగానే విస్తృతంగా తెలియజేయాలని, టాం టాం వేయించాలని, 5 రోజులు సర్వే నిర్వహిస్తామని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. కుటుంబ డిజిటల్ కార్డు కోసం ప్రజలు వారి ఆధార్ కార్డుతో సహా (తప్పనిసరికాదు) సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వివరాలను ఇవ్వాలని, ఆధార్ లేకుంటే ఇతర ఏదైనా గుర్తింపు ఇస్తే సరిపోతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక వ్యక్తి రెండు కుటుంబాలలో సభ్యులుగా ఉండకూడదని తెలిపారు. ఆధార్ నెంబర్ ఇచ్చినట్లుగానే కుటుంబ డిజిటల్ కార్డుకు ఒక నంబర్ ఇవ్వడం జరుగుతుందని, అలాగే కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఒక ఐడి నెంబర్ తో కార్డు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. సర్వే బృందాలు కుటుంబ వివరాలుతోపాటు, సాధ్యమైనంతవరకు కుటుంబ సభ్యులందరు ఒకే ఫొటోలో వచ్చేలా ఫోటోను తీసుకోవాలని, ఫోటో తీసే సమయంలో ఎవరైనా కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే 5 రోజుల్లో తిరిగి ఆ ఇంటికి వెళ్లి ఫోటో ను సేకరించాలని సూచించారు. సర్వే బృందాలు ప్రతి ఇంటికి వెళ్లాలని, ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలని చెప్పారు. సర్వే అనంతరం ఎన్ని కుటుంబాలు, ఎంతమంది ఉన్నారో తెలుస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నాణ్యతగా ఉండాలని, వివరాలు సైతం కరెక్ట్ గా ఉండాలని అన్నారు. కుటుంబ డిజిటల్ కార్డు కు సంబంధించి బృందాలు ప్రజలను ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని, ఇది కేవలం కుటుంబ వివరాలుమాత్రమే సేకరించి కుటుంబం మొత్తానికి ఒక డిజిటల్ కార్డు ఇవ్వడానికి చేస్తున్న సర్వే అన్న విషయాన్ని ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. కుటుంబ డిజిటల్ కార్డు పై ప్రజలు అనవసరమైన అపోహలు ఆందోళనలు, చెందకుండ సాధ్యమైనంత వరకు కుటుంబ సభ్యుల వివరాలు, ఫోటో ఇస్తే సరిపోతుందని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంస్థల టీ. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, చండూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్లు ,తహసిల్దారులు, ఎంపీడీవోలు, సర్వే బృందాల సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.



**జావిశ్వంభర, చండూరు: గాంధీజీ స్కూల్ లో మహాత్మ గాంధీ 155 వ జయంతినీ పురస్కరించుకొని స్కూల్ చైర్మన్, గాంధీజీ ఫౌండేషన్ అధ్యక్షుడు, ట్రస్మా నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. కోడి శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కోడి అరుణ శ్రీనివాసులు, విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న పాల్గొన్నారు..**

## ఎఫ్‌సీఐలో గాంధీ జయంతి వేడుకలు

విశ్వంభర, నల్లగొండ గాంధీ జయంతి సందర్భంగా భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా కార్యాలయంలో సంస్థ ఉద్యోగులు జాతి పిత కు ఘనంగానివాళులు అర్పించారు."గత నెల 17వ తేది నుండి నేటి వరకు "స్వచ్ఛత హీ సేవా"లో భాగంగా సంస్థ ఆధ్వర్యంలో అందరి భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు విజ యవంతంగా నిర్వహించామనీ, మహాత్మ గాంధీ గారి ఆదర్శాలను పాటిస్తూ, సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఈ చిన్న చర్యలు ఎంతో ప్రేరణనిచ్చాయి" అని స్వచ్ఛత హి సేవ నోడల్ అధికారి కే ఎన్ కె ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధికారులు రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, ఇతర ఉద్యోగులు సతీష్ రెడ్డి, సంధ్య, అజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**విశ్వంభర, మహేశ్వరం:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పిచ్చిరాజు అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు లెనిన్ నగర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సత్యం అహింస మార్గంలో మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు నిర్వహించి స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని ప్రపంచవ్యాప్తంగా శాంతి దూతగా పేరుగాంచారని తెలిపారు. అంతర్జాతీయంగా యుద్ధాలకు కాలుదువ్వె దేశాలు గాంధీజీ చరిత్రని అధ్యయనం చేయాలని వారి మార్గంలో నడవాలని తద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతాయని అన్నారు. గాంధీజీ బాటలో భూదానోద్యమం వినోభాభావే నాయకత్వంలో నడిచిందని లక్షల ఎకరాల భూమి భూదానోద్యమంలో దానం ఇచ్చారని అటువంటి భూమి మొత్తాన్ని ఇండ్లు లేని పేదలకు పంచాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి పేదలకు భూమి పంచేవరకు పోరాడుతామని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జర్పుల శివ నాయక్, రమావత్ చత్రు నాయక్, మిరియాల లక్ష్మమ్మ, శ్రీనివాస్, శేఖర్, ఎండి హుస్సేన్, శివరాం, మహేష్ బాబు, నందు, కార్తికేయ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**విశ్వంభర, మహేశ్వరం:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పిచ్చిరాజు అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు లెనిన్ నగర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సత్యం అహింస మార్గంలో మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు నిర్వహించి స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని ప్రపంచవ్యాప్తంగా శాంతి దూతగా పేరుగాంచారని తెలిపారు. అంతర్జాతీయంగా యుద్ధాలకు కాలుదువ్వె దేశాలు గాంధీజీ చరిత్రని అధ్యయనం చేయాలని వారి మార్గంలో నడవాలని తద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతాయని అన్నారు. గాంధీజీ బాటలో భూదానోద్యమం వినోభాభావే నాయకత్వంలో నడిచిందని లక్షల ఎకరాల భూమి భూదానోద్యమంలో దానం ఇచ్చారని అటువంటి భూమి మొత్తాన్ని ఇండ్లు లేని పేదలకు పంచాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి పేదలకు భూమి పంచేవరకు పోరాడుతామని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జర్పుల శివ నాయక్, రమావత్ చత్రు నాయక్, మిరియాల లక్ష్మమ్మ, శ్రీనివాస్, శేఖర్, ఎండి హుస్సేన్, శివరాం, మహేష్ బాబు, నందు, కార్తికేయ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ గాంధీజీ మార్గంలో పయనించాలి

**విశ్వంభర, నల్లగొండ:** సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్యం కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని,అందు కోసమే గాంధీ మహాత్ముడు కృషి చేశారని ప్రిన్సిపల్ స్టేషన్స్ జిల్లా జడ్జి ఎం .నాగరాజు అన్నారు. గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్గొండ జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ముందుగా ఆయన జైలు ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఅనంతరం జైలులో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ చెడును వదిలి మంచి మార్గంలో పయనించడానికి ప్రతి ఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండాలని అన్నారు. చేసిన తప్పు మళ్ళీ చేయకుండా, తప్పును సరిదిద్దుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా సత్ప్రవర్తన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఖైదీలకు సూచించారు. జైలులో ఖైదీలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటన్నింటినీ ఉపయోగించుకుని సత్ప్రవర్తనతో బయటికి వచ్చి సమాజానికి ఉపయోగపడాలన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తారని చేసిన తప్పును పశ్చాత్తాపంతో ఆ తప్పును సరిదిద్దుకొని, తిరిగి చేయకుండా . ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలను అందరూ అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని పిలుపునిచ్చారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి మాట్లాడుతూ గాంధీజి చెప్పిన విధంగా లక్ష్యం చేరుకునేందుకు మంచి దారిని ఎంచుకోవాలనిఅన్నారు. 12 వ బెటాలియన్ కమాండర్ సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు ఓపికతో ఉండి సరైన మార్గంలో వెళ్తే ఎలాంటి తప్పులు జరగవని అన్నారు.జిల్లా జైల్ సూపరింటిండెంట్




ప్రమోద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిగా. జిల్లా జైలర్ బాలకృష్ణ , ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఏపీలో చెత్తపన్ను రద్దు: సీఎం చంద్రబాబు



**విశ్వంభర, మచిలీపట్నం:** రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. గాంధీ జయంతి సందర్భంగా ఏపీలో బుధవారం నుంచి చెత్త పన్నును రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోఎక్కడా కూడా చెత్తపన్ను వసూలు చేయవద్దని ఆదేశాలుజారీ చేశారు. స్వచ్ఛఆంధ్రప్రదేశ్ దిశగా అందరూ ముందుకెళ్లాలని సూచించారు. 2029కల్లా ఏపీ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా కావాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలిపట్నంలోని నేషనల్ కాలేజీ ప్రాంగణంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. ."మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు.. స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత క్కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్లో స్వచ్ఛభారత్పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను చైర్మన్ గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం.రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. చెత్త పన్ను రద్దుపై కేబినేట్ తీర్మానం చేస్తామని అన్నారు.ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థ పరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద వైద్యకళాశాల ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.కొందరు స్వార్థపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారని సీఎం ఆరోపించారు. ఇటీవల విజయవాడను వరద ముంచెత్తినప్పుడు పారిశుద్ధ్య కార్మికుల కృషి వల్లే అంటు వ్యాధులు ప్రబల లేదని కొనియాడారు. అనంతరం డంపింగ్ యార్డును చంద్రబాబు పరిశీలించారు.

## 2025 డిసెంబరు నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి : చంద్రబాబు

డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిచంద్రబాబు తెలిపారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.మచిలీపట్నంను విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పోర్టుకు అనుసంధానంగా వచ్చే పరిశ్రమలను ఆహ్వా నిస్తామన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి తదితరులు సీఎం పర్యటనలో ఉన్నారు.

## నేటి నుంచి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**విశ్వంభర, తిరుపతి :** తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబరు 3 నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి.ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తామని టీటీడీ అధికారులు వెల్లడించారు.ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం, రాత్రి 7 గంటలకు ఊంజల్‌సేవ కార్యక్రమం జరుగుతుందన్నారు. అక్టోబరు 12న విజయదశమి సందర్భంగా రాత్రి 7:45 గంటలకు పద్మావతి అమ్మవారు గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు.

**.ఆర్జిత సేవలు రద్దు:**: నవరాత్రి ఉత్సవాల కారణంగా 10 రోజుల పాటు కల్యాణోత్సవం సేవను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. అక్టోబరు 4, 11వ తేదీలలో లక్ష్మీపూజ, అక్టోబరు 12న ఊంజల సేవలను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు వివరించారు.

## మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి వైఎస్ జగన్ నివాళి



**విశ్వంభర, అమరావతి :** జాతిపితా మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలవేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో నిర్వహించినసమావేశంలో ఆయనమాట్లాడారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో పాలన కుప్పకూలిందని ఆరోపించారు.వందరోజుల్లోనే బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ, వాలంటీర్ల వ్యవస్థ , రైతు భరోసా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు.వ్యవసాయం తిరోగమనంలో పయనిస్తోందని, రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనతో దాడులకు , విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. విజయవాడలో వరదల వల్ల నష్టపోయిన బాధితులకు పరిహారం అందడం లేదని అన్నారు. అనుకూలురైన వ్యక్తులకే పరిహారం అందిస్తున్నారని జగన్ మండిపడ్డారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే చర్యలు తీసుకోలేదని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికే ప్రాధాన్యం ఇస్తామని అన్నారు.

## అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు గాంధీ : మంత్రి కొండపల్లి



**విశ్వంభర, అమరావతి :** గత వారం రోజులుగా అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా డల్లాస్లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుతో కలిసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. అహింస, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను గుర్తు చేసుకొని, భావితరాలు ఆయన బాటలో పయనించాలని మంత్రి పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మాగాంధీ ప్రపంచ దేశాల్లో సుప్రసిద్ధులని శాంతి సమానత్వం కోసం ఆయన అహింసా మార్గంలో జరిపిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని స్పీకర్ పేర్కొన్నారు.

## నిజాలకు నిగ్గు తేల్చేందుకే సిట్ దర్యాప్తు




**విశ్వంభర నెల్లూరు :** తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనడానికి అనేక ఆధారాలు ఉన్నాయని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి తెలిపారు. నెల్లూరు తెదేపా జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాటాడారు.ప్రతి భక్తుడికినిజం చెప్పాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉందన్నారు. అందుకే పబ్లిక్ డొమైన్ లో ప్రతి జీవో గురించి తెలుసుకునే అవకాశం చంద్రబాబు కల్పించారని, వైకాపా అధినేత జగన్ లా జీవోలను దాచిపెట్టే సంస్కృతి సీఎంకు లేదని చెప్పారు.

## విజయవాడలో కుండపోత వర్షం రోడ్లు జలమయం

**విశ్వంభర, విజయవాడ:** నగరంలో బుధవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. ప్రధాన రహదారులు జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు బ్బందులు పడ్డారు. భారీ వర్షం కారణంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల పనులకు అంతరాయమేర్పడింది. ప్రధాన రహదారుల్లోని లోతట్టు ప్రాతాల్లోకి చేరిన వర్షపునీటిని తొలగించేందుకు వీఎంసీ సిబ్బంది రంగంలోకి దిగారు.

## సుప్రీంకోర్టును కామెంట్ చేయడం సమంజసంగా లేదు

### పురంధేశ్వరిపై వైసీపీ నాయకుల ఫైర్

**విశ్వంభర, అమరావతి:** బీజేపీ ఏపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరిపై వైసీపీ నాయకులు మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో ఏం జరిగిందో అదే ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడారని.. సీఎం వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు కామెంట్ చేయడం సమంజసంగా లేదని పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బావ కళ్లలో ఆనందం చూడటం కాదు.. భక్తుల కళ్లలో ఆనందం చూడండి అని మాజీ మంత్రి రోజా హితవు పలికారు. సుప్రీం వ్యాఖ్యలను పురంధేశ్వరి తప్పుదోవ పట్టించారని విమర్శిం చారు. పురంధేశ్వరి కనీస ఇంగితజ్ఞానం లేకుండా అత్యున్నత న్యాయస్థానాన్ని, న్యాయమూర్తులను అగౌరవపరుస్తూ, కించపరిచే విధంగా వారి వ్యాఖ్యలను తిరుమల లడ్డుప్రసాదాల విషయంలో తప్పుపడుతూ వారి ప్రతిష్టకు భంగం కలిగించడం రాజ్యాంగ విరుద్ధమని.. కోర్టు ధిక్కారమని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. పురంధేశ్వరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పురంధేశ్వరి మొత్తం మీద సుప్రీంకోర్టుదే తప్పు అని తేల్చేసిందని అన్నారు. ' చంద్రబాబు రాజ్యాంగ పదవిలో ఉన్నాడు కాబట్టి చంద్రబాబు ఏదైనా అనొచ్చంట. ఏమమ్మా! మరి న్యాయ వ్యవస్థ రాజ్యాంగ వ్యవస్థే కదా! తమరికి తెలియదా? అంత చిన్న విషయానికే న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తారా అని చిరాకు పడిపోయారు పురంధేశ్వరి. ఆమెది బావా'తీతమైన ఆవేదన అనుకోవాలి మరి!' అంటూ ఎద్దేవా చేశారు.కోర్టులు, దేవుడి కంటే చంద్రబాబే గొప్పవాడు అన్నట్లుంది పురంధేశ్వరి వైఖరి అని విజయసాయి అన్నారు ఈ వందేళ్లలో తిరుమల ఆలయానికి నారా, నందమూరి చేసిన డ్యామేజి మరి ఎవరూ చేయలేదని విమర్శించారు. ఇంకెన్ని ఘోరాలు చూడాలో గోవిందా.. గోవిందా అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు హిందువుల మనోభావాలను లడ్డుప్రసాదాల విషయంలో దెబ్బయటమే కాకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు.న్యాయస్థానాలపై టీడీపీ కూటమి ప్రభుత్వానికి నమ్మకం లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. తిరుమల లడ్డూ వివాదంలో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు మాట్లాడారని ప్రపంచంలోని అన్ని మతాల వారు భావిస్తున్నారని అన్నారు. ఇదే విషయం కోర్టు కూడా అభిప్రాయపడిందని పేర్కొన్నారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగిన చంద్రబాబు తీరును న్యాయస్థానం తప్పుబడితే.. బీజేపీ నాయకులు బాబును వెనుకేసుకురావడం తగదని మండిపడ్డారు.

## శ్రీకాకుళం జిల్లాలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సిద్ధం

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**విశ్వంభర, పాతపట్నం :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ప్రధానమంత్రి జన్మాన్ వసతిగృహానికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కూడా ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా పాతపట్నం నియోజకవర్గంలో ఐటీడీఏ మంజూరుకు, వెనుకబడిన ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చేసేందుకు ఐటీఐ కళాశాలను మంజూరు చేస్తామని తెలిపారు. పాతపట్నం సామాజిక ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ప్రారంభించిన మూడు ఎత్తిపోతల పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

### హెూం మంత్రి అనిత



**విశ్వంభర, అమరావతి:** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హెూంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలి చేసేవారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్ గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు.వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## తెనాలిలో యువకుడి దారుణ హత్య

### గొంతు కోసి చంపిన దుండగులు

**విశ్వంభర, గుంటూరు :** తెనాలి శివారులో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన బుధవారం చోటుచేసుకొంది. తెనాలి రూరల్ సీఐ బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. బుర్రిపాలెం రోడ్డులోని నిర్మానుష్య ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు యువకుడి గొంతు కోసి హత్య చేశారు. ఉదయం యువకుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలికి చేరుకొన్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు బుర్రిపాలెం గ్రామానికి చెందిన పేరిశెట్టి కోటేశ్వరరావు(34)గా గుర్తించారు. మంగళవారం ఉదయం వ్యక్తిగత పనులమీద తెనాలికి వెళ్లిన కోటేశ్వరరావు.. తిరిగి ఇంటికి రాలేదని అతని కుటుంబసభ్యులు తెలిపారు. అయితే కోటేశ్వరరావు గతంలో పలువురి సెలబ్రిటీల వద్ద బౌన్సర్గా పనిచేసినట్లు చెప్పారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి హత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సిఉంది.

## కలుషిత నీరు తాగి 30 మందికి అస్వస్థత

**విశ్వంభర, కడప :** వైఎస్సార్ జిల్లా జమ్మల



మడుగులోని కన్నెలూరు, నేతాజీనగర్ లో కలుషిత నీరు తాగి సుమారు 30 మంది అస్వస్థతకు గురయ్యారు. జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని కొన్ని వార్డు లకు చెందిన ప్రజలు వాంతులు, విరేచనా లతో ఆసుపత్రిలో చేరారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో బాధితులు చికిత్స పొందు తున్నారు. గత కొన్ని రోజులుగా తాగునీరు మురికిగా, దుర్వాసనతో వస్తుందని నగర పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించ ుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాజకీయ లబ్ధి కోసమే తిరుమల లడ్డూ వ్యవహారం : వైఎస్ షర్మిల



**విశ్వంభర, అమరావతి :** తిరుమల లడ్డూ వివాదాన్ని కొన్ని పార్టీలు రాజకీయంగా వాడుకుంటున్నాయని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. విశాఖలో పర్యటిస్తున్న ఆమె బుధవారం ఎయిర్‌పోర్టు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని గాంధీ జయంతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి దీక్షలో పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ వివాదంపై ముందుగా తామే స్పందించి సీబీఐ విచారణ కోరామని గుర్తు చేశారు. ఈ విషయంపై హెూం శాఖ మంత్రి అమిత్ షా, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినట్లు గుర్తుచేశారు.ఏపీ గవర్నర్‌ను కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున ఫిర్యాదు చేశామన్నారు.సుప్రీంకోర్టు సైతం ఈ విషయంలో సిట్ దర్యాప్తుపై సంతృప్తిగా లేదన్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. లడ్డూ వివాదంపై ఒక్కొక్కరు ఒక్కొక్క పేరు పెట్టుకొని దానికి మతం రంగు పూస్తున్నారు ఎద్దేవా చేశారు.

## తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చిన పవన్ కల్యాణ్ చిన్న కుమార్తె



**విశ్వంభర, తిరుమలః** ప్రాయశ్చిత్త దీక్ష విరమించేందుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల చేరుకున్నారు.మంగళవారం సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకున్న ఆయన..బుధవారం శ్రీవారి దర్శనానికి బయల్దేరారు. తన ఇద్దరు కుమార్తెలు ఆద్య, పొలెనా అంజని పవనోవాతో కలిసి స్వామివారి దర్శనానికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చిన్న కుమార్తె పొలెనా డిక్లరేషన్ ఇచ్చారు.టీటీడీ ఉద్యోగులు తీసుకొచ్చిన డిక్లరేషన్ పత్రాలపై పవన్ కల్యాణ్ సంతకాలు చేశారు. పొలెనా మైనర్ కావడంతో ఆమె తరఫున తండ్రిగా పవన్ కల్యాణ్ కూడా ఆయా పత్రాలపై సంతకాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను జనసేన పార్టీ ట్విట్టర్ (ఎక్స్)లో పోస్టు చేసింది.

## త్వరలో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజః సీఎం రమేశ్



**విశ్వంభర, విశాఖపట్నం :** త్వరలోనే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజ జరుగుతుందని కేంద్ర రైల్వే పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ సీఎం రమేశ్ తెలిపారు. కేంద్ర రైల్వే పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ గా ఎంపికైన తరవాత తొలిసారిగా విశాఖకు వచ్చిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్కు విమానాశ్రయంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.త్వరలోనే విశాఖకేంద్రంగా రైల్వే జోన్కు భూమి పూజ జరుగుతుందని, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రైల్వే జోన్ కార్యాలయం, ఇతర కార్యకలాపాలకు కావలసిన భూమిని రైల్వే శాఖకు అందించారని తెలిపారు. ఉత్తరాంధ్రతో పాటు, రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కృషి చేస్తానన్నారు. పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, భాజపా మాజీ శాసనమండలి సభ్యులు పీవీఎన్ మాధవ్ ఇతర బీజేపీ రాష్ట్ర నేతలు ఎంపీ రమేశ్కు ఘనస్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

విశ్వంభర V3 NEWS

# ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధంపై భారత్ ఆందోళన : జై శంకర్



**దిల్లీవాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈనేపథ్యంలో ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ ఘర్షణపై భారత్ ఆందోళన చెందుతోందని భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. వాషింగ్టన్లోని థింక్ తాంక్ కార్నేగీ ఎండోమెంట్ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఈమేరకు ఆయన వ్యాఖ్యానించారు. 'భారత్ కేవలం ఇజ్రాయెల్- ఇరాన్ల మధ్య యుద్ధం గురించే ఆందోళన చెందడం లేదు. లెబనాన్, హౌతీ, ఎర్ర సముద్రంలో జరిగే ఏ సంఘర్షణ విస్తృతమయ్యే అవకాశాలపైనా ఆందోళన చెందుతోంది. అక్టోబరు 7ని తీవ్రవాద దాడిగా మేము పరిగణిస్తాం. ఇజ్రాయెల్ ప్రతిస్పందించాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకున్నాం. అయితే.. ఏ దేశమైనా ప్రతిస్పందించడానికి అంతర్జాతీయ మానవతా చట్టాన్ని పరిగణలోకి తీసుకోవాలి. అది ఎంతో ముఖ్యం. సంక్లిష్ట సమయంలో చర్చల ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయకూడదు. చర్చలతో ఘర్షణలను ఆపవచ్చని నేను భావిస్తున్నా' అని జై శంకర్ పేర్కొన్నారు. హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యతో పాటు ఆ ప్రాంతంపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. మంగళవారం రాత్రి దాదాపు 180 క్షిపణులతో ఇజ్రాయెల్పై విరుచుకుపడింది. ఈ దాడులను ఇజ్రాయెల్ అడ్డుకునేందుకు ప్రయత్నించింది. దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని వెల్లడించింది.

## ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది.మంగళవారం ఇజ్రా యెల్ పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈనేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వంఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయా ణాలు మానుకోవాలని సూచించింది.' యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరి శీలిస్తున్నాం..విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. భారత పౌరులు ఇరాన్‌కు అన వసరమైన ప్రయా ణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్ లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే టెహ్రాన్లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి' అని కేంద్రం పేర్కొంది.

# మహాత్ముడికి రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ నివాళి





**దిల్లీ:** గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ నివాళులర్పించారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లిన వారు మహాత్ముడికి అంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు బాపూజీకి నివాళులర్పించారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ దన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సెనా, ఢిల్లీ సీఎం అతిశీ రాజ్‌ఘాట్ సందర్శించించారు.అంతకుముందు ప్రధాని మోదీ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా మహాత్మా గాంధీని స్మరించుకున్నారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే మూడు సిద్ధాంతాలతోనే మహాత్ముడి జీవితం గడిచిందని తెలిపారు. బాపూజీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని పేర్కొన్నారు.

# పుణెలో కూలిన హెలికాప్టర్.. ఇద్దరు పైలెట్ల మృతి



**పుణె:** మహారాష్ట్రలోని పుణె జిల్లాలో హెలికాప్టర్ కూలింది. ఆ ప్రమాదంలో ఇద్దరు పైలెట్లు, ఓ ఇంజినీర్ ప్రాణాలు కోల్పోయారు. దిల్లీలోని హెరిటేజ్ ఏవియేషన్ ప్రైవేటు సంస్థకు చెందిన హెలికాప్టర్ అది. ఆక్స్‌ఫర్డ్ కౌంటీ గోల్ఫ్ కోర్సులోని హెలిప్యాడ్ నుంచి ఎగిరిన హెలికాప్టర్..ముంబైలోని జూహుకు వెళ్తున్న సమయంలో కూలింది. బుధవారం ఉదయం 7.40 నిమిషాలకు భవదాన్ ఏరియాలో ఉన్న కొండ ప్రాంతంలో ప్రమాదం జరిగింది. ఆగస్టా హెలికాప్టర్ కూలిన సమయంలో భారీ మంటలు వ్యాపించాయి. ప్రమాదంలో మృతిచెందిన వారిని గిరీశ్ కుమార్, ప్రీతమ్ సింగ్ భరద్వాజ్, పరంజీత్ సింగ్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన పట్ల సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. విపరీతమైన పొగమంచు కారణంగానే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంలో హెలికాప్టర్ పూర్తిగా దగ్ధమైంది. మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు.

# ఆభరణాలు దోచుకొని మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దొంగలు

**భువనేశ్వర్:** ఒక అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన దొంగలు ఒక మహిళను బెదిరించి ఆమె ఆభరణాలు దోచుకున్నారు. ఆ తర్వాత ఆమె కుమార్తెను చంపుతామని బెదిరించి ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 30న తెల్లవారుజామున 2 గంటలకు భువనేశ్వర్‌లోని మైత్రి విహార్‌లో ఒక ఇంట్లోకి దుండగులు చొరబడ్డారు. రెండేళ్ల కుమార్తెతో కలిసి నివసిస్తున్న 27 ఏళ్ల మహిళను కత్తితో బెదిరించారు. మొబైల్ ఫోన్ లాక్కున్నారు. ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్నారు. ఆ తర్వాత రెండేళ్ల కుమార్తెను చంపుతామని బెదిరించి ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కాగా, బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఆ మహిళ 10 రోజుల క్రితమే ఆ ఫ్లాట్‌లోకి మారిందని పోలీసులు తెలిపారు. దొంగలు వెదురు కర్రల సహాయంతో ఆమె అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించి ఉంటారని అనుమానిస్తున్నారు. ఆ బిల్డింగ్ వద్ద సీసీటీవీ కెమెరాలు లేకపోవడంతో సమీప ప్రాంతాల్లోని ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి చెప్పారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

# టెక్ రంగంలో కొనసాగుతున్న ఉద్యోగ కోతలు

## ఈ ఏడాది ఇప్పటివరకు 1.4 లక్షల మందిపై వేటు




**న్యూదిల్లీ:** ఆర్థిక మాంద్యం భయాల నేపథ్యంలో పొదుపు మంత్రాన్ని జపిస్తున్న టెక్ కంపెనీలు తమ నిర్వహణ ఖర్చులను తగ్గించుకునేందుకు ఉద్యోగుల సంఖ్యను భారీగా కుదించుకుంటున్నాయి. 2024 ప్రథమార్థంలో లేఆఫ్‌ల ద్వారా వేల మంది టెకీలపై వేటు వేసిన పలు కంపెనీలు ద్వితీయార్థంలోనూ అదే పరంపరను కొనసాగిస్తున్నాయి. ఈ జాబితాలో ఐబీఎం, మైక్రోసాఫ్ట్, సిస్కో, డెల్, ఇంటెల్, క్వాల్కమ్, నార్త్‌వోల్ట్ లాంటి బడా కంపెనీలతోపాటు డోజీ, ఉయ్ ట్రాన్స్‌ఫర్ లాంటి చిన్నచిన్న స్టార్టప్ కంపెనీలు సైతం ముందు వరుసలో ఉన్నాయి. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 511 కంపెనీల్లో 1,39,206 మంది టెకీలు ఉద్యోగాలను కోల్పోయినట్టు 'లేఆఫ్స్.ఎఫ్‌వైఐ' వెల్లడించింది.

### భారీగా తొలగింపులు..

ఈ ఏడాది ఫిబ్రవరిలో దాదాపు 4 వేల మంది ఉద్యోగులపై వేటు వేసిన సిస్కో.. రెండో విడతగా తమ మొత్తం సిబ్బందిలో 7% (దాదాపు 5,600 మంది) ఉద్యోగులను తొలగించనున్నట్టు ఆగస్టులో ప్రకటించింది. ఈ ఏడాది ఆరంభంలో పలువురు ఉద్యోగులను తొలగించిన ఐబీఎం సంస్థ.. తాజా విడతలో ప్రధానంగా సీనియర్ ప్రోగ్రామర్లతోపాటు సేల్స్, సపోర్ట్ సిబ్బందిపై వేటు వేసేందుకు సిద్ధమవుతున్నది. ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తన గేమింగ్ విభాగమైన 'ఎక్స్‌బాక్స్'తోపాటు కార్పొరేట్, సపోర్ట్ విభాగాల్లో 650ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రకటించగా..స్మార్ట్‌ఫోన్ చిప్‌ల తయారీలో అగ్రగామి సంస్థగా కొనసాగుతున్న 'క్వాల్కమ్' త్వరలో శాన్‌డిగోలో 226 మంది ఉద్యోగులపై వేటు వేయనున్నట్టు వెల్లడించింది. ఇదేవిధంగా స్వీడన్‌లో దాదాపు 1,600 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని భావిస్తున్నట్టు బ్యాటరీల తయారీ సంస్థ నార్త్‌వోల్ట్ గత నెలలో ప్రకటించింది.

# అది చిన్నపిల్లల కొట్లాట

## 'ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం'పై ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయె ల్పై ఇరాన్ మంగళవారం రాత్రి భీకర దాడులు చేసింది. ఈనేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దాడులు ఇద్దరు చిన్నపిల్లల మధ్య కొట్లాటలా ఉందని అభివర్ణించారు. అలాగే మధ్యప్రాచ్యంలో జరిగే సంఘటనలపై యూఎస్ మరింత లోతుగా జోక్యం చేసుకుంటుందని వెల్లడించారు.'ఇది నిజంగా చెడువిషయం. కానీ,వారు ఆయుద్ధ ప్రక్రియను పూర్తిచేయాలి. ఇద్దరు చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో కొట్లాడుకుంటున్నట్లు ఉంది. ఆ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మేము చూస్తున్నాం.ఇది భయంకరమైన యుద్ధం. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మీకు తెలుసు. ఇది ఎక్కడ ఆగుతుందో మీకు తెలుసా? ఇజ్రాయెల్ దళాలు 200 రాకెట్లను కూల్చే శారు. కానీ, ఇది సరైన పద్ధతి కాదు. ప్రతి ఒక్కరూ జీవించాలి. ఈ అంశంపై అమెరికా దృష్టిపెట్టాల్సి ఉంది' అన్నారు.

### మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా..


ఇదిలాఉండగా..తానుచాలాకాలంగా మూడో ప్రపంచ యుద్ధం గురించి ప్రస్తావిస్తున్నానని, తన అంచనాలు ఎప్పుడూ నిజమవు తాయనిఈసందర్భంగా ట్రంప్ పేర్కొన్నారు. తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మధ్యప్రాచ్యంలో ఎటువంటి యు ద్ధాలు జరగలేదన్నారు.ఇక, ప్రస్తుత అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అసమర్థులని ఆయన విమర్శించారు. వారు యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం అందిస్తున్నారని మండి పడ్డారు.ఈఘర్షణలను మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా చేస్తున్నారన్నారు.

# దిల్లీలో డ్రగ్స్ కలకలం రూ.2వేల కోట్ల విలువైన కొకైన్ సీజ్



**దిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠాగుట్టు రట్టయ్యింది. 500 కిలోల కొకైన్‌ను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విలువ రూ.2వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఈ కేసులో నలుగురు నిందితులను ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అరెస్టు చేసింది. పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నామని.. మార్కెట్‌లో విలువ రూ.2వేలకోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. ఇటీవల పోలీసులు డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొని.. ఇద్దరు ఆఫ్ఘనన్లను అరెస్టు చేశారు. ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసు కొని విచారించగా.. ముఠా గుట్టురట్టయ్యింది.

# డెన్మార్క్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం వద్ద పేలుళ్లు..!




**కోపెన్ హెగన్:** డెన్మార్క్‌లోని ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాల వద్ద నేడు పేలుళ్లు చోటుచేసుకొన్నాయి. రాజధాని కోపెన్ హెగన్ శివార్లలో ఈ భవనాలకు అత్యంత సమీపంలో పేలుళ్లు జరిగినట్లు డానిష్ పోలీసులు ధ్రువీకరించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారులు పేర్కొన్నారు.దర్యాప్తు బృందాలు అక్కడికి చేరుకొని సమాచారం సేకరిస్తున్నట్లు ఎక్స్‌లో వెల్లడించారు. దీనిపై డెన్మార్క్‌లోని ఇజ్రాయెల్ దౌత్య సిబ్బంది ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయాలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయి.గతంలో ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెలీలను లక్ష్యంగా చేసుకొన్న యూనిట్ 910 ఇటీవల మళ్లీ రంగంలోకి దిగొచ్చని నిపుణులు చెబుతున్నారు. దానిని బ్లాక్ యూనిట్ లేదా షాడో యూనిట్ అని వ్యవహరిస్తారు. హెజ్ బొల్లాలో అది ఓ కోవర్ట్ విభాగం. గతంలో అమెరికా, ఐరోపా, ఆఫ్రికా, ఆసియాలో ఇజ్రాయెల్ వాసులను లక్ష్యంగా చేసుకొని పలు దాడులు చేసింది. దాదాపు 32 ఏళ్ల క్రితం కూడా నాటి హెజ్బొల్లా నాయకుడు అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు చంపిన సమయంలో ఈ యూనిట్ ప్రతీకార దాడులు నిర్వహించింది. 1992లో ఈ యూనిట్ బ్యూనస్ ఎయిర్స్‌లో ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయంపై బాంబు దాడి చేసింది. 1994లో అర్జెంటీనాలో యూదుల కమ్యూనిటీ సెంటర్పై, 2012లో ఇజ్రాయెల్ పర్యటకుల బస్సుపై ఆత్మాహుతి దాడి చేపట్టిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో డెన్మార్క్ పోలీసులు అప్రమత్తమ్యారు.

### మిత్ర దేశాల నుంచి ఇజ్రాయెల్‌కు మద్దతు..


మరోవైపు ఇజ్రాయెల్పై ఇరాన్ దాడులను ప్రపంచ నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బానెస్ టెల్ అవీవ్కు మద్దతు ప్రకటించారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తగ్గాలని ఆకాంక్షించారు. మరోవైపు ఇరాన్ ప్రయోగించిన క్షిపణుల కూల్చివేతకు యూకే. సహకరించింది. ఈవిషయాన్ని ఆ దేశ రక్షణమంత్రి జాన్ హైలీ వెల్లడించారు. కాకపోతే దీనికి సంబంధించిన ఇతర వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఆత్మరక్షణ హక్కు టెల్‌అవీవ్కు ఉందని యూకే పీఎం స్టీమర్ చెప్పారు.

# రాజ్‌స్థాన్‌లో రైల్వే స్టేషన్లకు బాంబు బెదిరింపులు




హనుమాన్ ఘర్: దేశంలో తరచూ బాంబు బెదిరింపులు అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తాజాగా రాజస్థాన్లోని పలు రైల్వేస్టేషన్లకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు ప్రారంభించారు.రాజస్థాన్లోని హనుమాన్ ఘర్ జంక్షన్లోని స్టేషన్ సూపరింటెండెంట్కు గుర్తుతెలియని వ్యక్తి ఓ లెటర్ ఇచ్చాడు. ఆ లేఖ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో ఉంది. అందులో శ్రీరంగానగర్, బికనీర్, జోధ్ పుర్, కోట, బుందీ, ఉదయర్పుర్, జైపుర్తో సహా పలు స్టేషన్లలో బాంబు దాడులు జరగనున్నాయని పేర్కొన్నారు. వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బీఎస్ఎఫ్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ బలగాలు రైల్వేస్టేషన్లలో తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. అలాగే జీఆర్పీ పోలీస్ స్టేషన్లో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సన్యాసులుగా మారమని మేం ఎవరికీ చెప్పం ఈశా ఫౌండేషన్




**చెన్నై:** తన కుమార్తెకు వివాహం చేసిన ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలనుకుంటున్నారని మద్రాసు హైకోర్టు ప్రశ్నించిన విషయం తెలిసిందే. కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో మహిళలను సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై తాజాగా ఈశా ఫౌండేషన్ స్పందించింది. పెళ్లి చేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది."ప్రజలకు యోగా, ఆధ్యాత్మికతను అందించడానికి ఈశా ఫౌండేషనను సద్గురు స్థాపించారు. వ్యక్తులకు ఆయా మార్గాలను ఎంచుకునేందుకు స్వేచ్ఛ, జ్ఞానం ఉంటాయని మేం నమ్ముతున్నాం. పెళ్లి చేసుకోవాలని గానీ, సన్యాసం స్వీకరించాలని గానీ మేం ఎవరినీ అడగం. ఇవన్నీ వారి వ్యక్తిగత విషయాలు. ఈశా యోగా సెంటర్లో వేలాది మంది ఉన్నారు. వారెవరూ సన్యాసులు కారు. బ్రహ్మచర్యం తీసుకున్న వారు కొద్దిమంది మాత్రమే ఉంటారు. అయినప్పటికీ ఈ కేసులో పిటిషనర్ సన్యాసులను కోర్టు ముందు హాజరుకావాలని కోరారు. దీంతో వారు కోర్టులో హాజరై తాము ఇష్టపూర్వకంగానే ఇక్కడ ఉంటున్నామని చెప్పారు. ఇప్పుడు ఈ అంశం కోర్టు పరిధిలో ఉంది. సత్యం గెలుస్తుందని మేం భావిస్తున్నాం. అనవసరమైన వివాదాలకు ముగింపు త్వరలో లభిస్తుంది' అని ఈశా ఫౌండేషన్ వివరణ ఇచ్చింది.
కోయంబత్తూరులో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూరు వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కామరాజ్ మద్రాసు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో.. తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయారన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. కోయంబత్తూరు న్యాయమూర్తి పరిశీలించి నివేది.దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదనికుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్య మానసికంగా ప్రభావితమైనట్లుపిటిషనర్ తెలిపారు.తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని. అలాచేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచిబయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలం ఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు. ఈ కేసు జస్టిస్ సుబ్రమణియన్, జస్టిస్ శివజ్ఞానం ఎదుట సోమవారం విచారణకు వచ్చింది. అప్పుడు ఇద్దరు కుమార్తెలను హాజరుపరిచారు. వారి వద్ద న్యాయమూర్తులు విచారణ జరిపారు. జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసిన ఫొటో చూసిన న్యాయమూర్తులు.. ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. తాజాగా ఈ ఆరోపణలపై ఈశా ఫౌండేషన్ స్పందించింది.

# కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు



**విశ్వంబర డెస్క్:**

ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల వర్షాన్ని కురిపించడంతో పశ్చిమాసియా నిప్పు కణికలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి నెలకొంది. ఈ దాడికి టెహ్రాన్ కచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని స్వయంగా చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో టెల్‌అవీవ్ దేనిని టార్గెట్ చేస్తుందనే అంశం చర్చనీయాంశమైంది.

**అణు స్థావరాల ధ్వంసం..?**

ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణు స్థావరాల ధ్వంసం ప్రధానమైంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్ర బిందువు. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇప్పుడు దాని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి టెల్ అవీవ్‌కు అవకాశం లభించినట్లైంది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని బలంగా చెబుతూ ఎక్స్‌లో పోస్టు చేయడం గమనార్హం. ''మిడిల్ ఈస్ట్ ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. సాధారణంగా ఇరాన్ వ్యూహాల్లో దిట్ట. కానీ, ఇప్పుడు భారీ తప్పు చేసింది. మనం (ఇజ్రాయెల్) ఇప్పుడు కచ్చితంగా ఆ దేశ అణు స్థావరాల, ప్రధాన విద్యుత్తు కేంద్రాలను ధ్వంసం చేయాలి. ఉగ్ర ఆక్టోపస్ శిరస్సును లక్ష్యంగా చేసుకోవాలి. ఇప్పటికే దాని సామ్రాజ్యం తాత్కాలికంగా నిర్వీర్యం అయింది. ఇప్పుడు శిరస్సు లక్ష్యం కావాలి...'' అని రాసుకొచ్చారు. మొస్సాద్ కార్యకలాపాలను అనుసరించి కొన్ని ఎక్స్ హ్యాండిల్స్ కూడా ఇరాన్‌లో భారీ విద్యుత్తు కేంద్రాల వీడియోలను పోస్టు చేస్తున్నాయి. అమెరికా మాజీ డిఫెన్స్ సెక్రటరీ విలియమ్ కోహెన్ కూడా టెహ్రాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయొచ్చని విశ్లేషించారు. డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా న్యూక్లియర్ కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు న్యూస్ వీక్ పేర్కొంది.

**సుప్రీం లీడర్‌పై గురి..**

మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను పరిశీలిస్తే.. ఐడీఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతం చేస్తామంటూ మొన్న ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆ మర్నాడే.. ఇరాన్ క్షిపణుల దాడి చేసింది. దీనికి స్పందనగా నెతన్యాహు ''ఇరాన్ పాలకులు మా ఆత్మరక్షణ శక్తిని, మా శత్రువులపై ప్రతి దాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారు. సిన్వార్, డెయిఫ్ ఇలానే అర్థం చేసుకోలేదు. నస్రల్లా, షుక్ర్ కూడా అలాగే వ్యవహరించారు. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే చేస్తోంది. వారు అర్థం చేసుకొంటారు. మాపై ఎవరు దాడి చేశారో వారిపై మేం దాడి చేస్తాం'' అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ అప్రమత్తమైంది.తమపై క్షిపణుల దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించిన నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలకు దిగింది. తమ సుప్రీం లీడర్ ఖమేనిని సురక్షిత ప్రాంతానికి తరలించింది. అనంతరం ఇజ్రాయెల్ వార్నింగ్‌కు ఇరాన్ ధీటుగా బదులిచ్చింది. ఇజ్రాయెల్ దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ మరోసారి వార్నింగ్ ఇచ్చింది.

## ఇరాక్‌తో యుద్ధం వేళ..

1980-88 మధ్య జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో కూడా టెహ్రాన్‌తో సహకారం కొనసాగింది. బాగ్దాద్‌కు అమెరికా, సోవియట్ నుంచి ఆయుధాలు వచ్చేవి. అప్పటికే ఇరాన్‌లో ఇస్లామిక్ క్రాంతి వచ్చింది. ఆ దేశంలో అమెరికన్లు కొందరిని బందీలను చేశారు. కానీ, ఇరాక్ నేత సద్దాం హుస్సేన్ అణు బాంబు తయారీ ఆశలు ఇజ్రాయెల్‌ను భయపెట్టాయి. నాటి ప్రధాని మేనాషెమ్ బెగిన్ సైలెంట్‌గా అమెరికా ఆకాంక్షలకు భిన్నంగా ఇరాన్‌కు టెల్‌అవీవ్ నుంచి ఆయుధాలు పంపేందుకు అంగీకరించారు. దీనికి ప్రతిగా నాటి ఖొమైనీ సర్కారు ఇరాన్‌లోని యూదులు అమెరికా లేదా ఇజ్రాయెల్‌కు వలస వెళ్లేందుకు అంగీకరించింది. ఇక 1980ల మధ్యలో ఇరాన్-ఇరాక్ యుద్ధం తారాస్థాయికి చేరిన వేళ టెహ్రాన్‌కు వనరులు ఆయుధ, ఆర్థికశక్తి హరించుకుపోయాయి. దీనిని ఆసరాగా చేసుకొని.. అమెరికాలోని రీగన్ సర్కారు కార్యవర్గంలోని అధికారులు ఇజ్రాయెల్ సాయం తీసుకొన్నారు. టెల్‌అవీవ్ నుంచి ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేసేందుకు అంగీకరించారు. దీనికి ప్రతిగా లెబనాన్‌లో హెజ్‌బొల్లా చేతిలో బందీలుగా ఉన్న అమెరికన్ల విడుదలను సులభతరం చేసుకొంది.

ఇది శాంపిల్ మాత్రమేనని.. అసలు దాడులు త్వరలోనే ఉంటాయని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ హెచ్చరించారు. తమ దేశాన్ని కాపాడుకోవడానికి దేనికైనా సిద్ధమని ప్రకటించారు. ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భారీ తప్పిదానికి పాల్పడిందని ఆయన అన్నారు. దీనికి ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఇరాన్‌లోని నిరంకుశ పాలనను అంతం చేసి ప్రజలకు స్వేచ్ఛ కల్పిస్తామని ప్రకటించారు. ఇరాన్ క్షిపణుల దాడి తర్వాత జెరూసలెంలో అధికారులతో భద్రతా కేబినెట్ సమావేశంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. ఇరాన్ చర్యలు మొత్తం మధ్య ఆసియానే ప్రమాదంలోకి నెట్టేసిందని అన్నారు. మధ్య ఆసియా మొత్తాన్ని యుద్ధంలోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దీనికి ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. పోరాడతాం.. కచ్చితంగా గెలిచి తీరుతామని వ్యాఖ్యానించారు. ఇరాన్ దాడులపై ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ కూడా తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌పై విరుచుకుపడతామని హెచ్చరించారు. ఇరాన్ వైపు నుంచి 180 మిసైల్స్ వచ్చాయని.. వీటిలో దాదాపు అన్నింటినీ నిర్వీర్యం చేశామని ప్రకటించారు. ఈ క్షిపణుల్లో కొన్ని భూమిపైకి చేరుకుని విధ్వంసం సృష్టించాయని తెలిపారు. ఏ స్థాయిలో నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇరాన్ క్షిపణుల దాడి నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో హై అలర్ట్ కొనసాగుతోంది. ఆ దేశవ్యాప్తంగా సైరన్ల మోత వినిపిస్తోంది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

**ఆర్థిక, సైనిక లక్ష్యాలు..**

ఇరాన్‌ను ఆర్థికంగా కుంగదీసేలా ఇజ్రాయెల్ లక్ష్యాలు ఉంటాయని సైనిక నిపుణులు భావిస్తున్నారు. చమురు, గ్యాస్, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్ వంటివి తమ లక్ష్యాలుగా మారతాయని ఐడీఎఫ్ అధికారి ఒకరు పేర్కొన్నారు. దీంతోపాటు ఆ టెహ్రాన్ యుద్ధ విమానాలు, క్షిపణి తయారీ కేంద్రాలను కూడా తాము ధ్వంసం చేయొచ్చని చెప్పారు. ఇరాన్ దాడి వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంబంధించినదిగా చెబుతున్న ఓ వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన వేగంగా ఓ గదిలోకి పరుగెడుతున్న దృశ్యాలున్నాయి. ఇరాన్ హైపర్‌సానిక్ క్షిపణి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించడంతో ఆయన రక్షణ కోసం బంకర్‌లోకి పరుగెడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఇరాన్ మద్దతుదారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ వీడియోపై కొన్ని సంస్థలు ఫ్యాక్ట్ చెకింగ్ చేయగా.. మూడేళ్ల క్రితం వీడియోగా తేలింది. 2021లో ఇజ్రాయెల్ పార్లమెంట్ భవనంలోని కారిడార్లలో ఆయన హడావుడిగా పరుగెడుతున్న దృశ్యమది. నాడు సమావేశంలో హాజరయ్యేందుకు ఆయన ఆ విధంగా వెళ్లినట్లు తెలుస్తోంది.

ఇరాన్ 180 క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ ఏడాది టెల్‌అవీవ్‌పై జరిపిన రెండోదాడి ఇది. చాలా వరకు క్షిపణులను కూల్చివేయడంతో చాలా వరకు ప్రాణనష్టం తప్పింది. భారత్‌లోని ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి గయ్ నిర్ మాట్లాడుతూ తాము టెహ్రాన్‌కు తగిన జవాబు ఇస్తామని వెల్లడించారు. ఇక వేళ ఇరాన్ పూర్తి స్థాయి యుద్ధం కోరుకుంటే అది దాని భారీ తప్పుగా మిగులుతుందని వ్యాఖ్యానించారు. హెజ్‌బొల్లా, హమాస్ అగ్రనేతలను అంతమొందించిన ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించడం ఆ ప్రాంతంలో అగ్గి రాజేసింది. వీటిని తీవ్రంగా పరిగణిస్తోన్న నెతన్యాహు ప్రభుత్వం.. దీనికి ఇరాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఇరాన్ దాడిని ఖండించని వారెవరికైనా తమ దేశంలో అడుగుపెట్టే అర్హత లేదని స్పష్టం చేసిన ఇజ్రాయెల్.. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ను తమ దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది.

తమపై ఇరాన్ చేసిన దాడిని ఐరాస్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఖండించలేదని ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు, రేపిస్టులు, హంతకులకు అండగా నిలుస్తున్నారని, ఐరాస చరిత్రపై ఆయనో మాయని మచ్చ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గుటెరస్ ఉన్నా.. లేకపోయినా.. ఇజ్రాయెల్ తన పౌరులను రక్షించుకుంటుందని, దేశ గౌరవాన్ని నిలబెట్టుకుంటుందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఐరాస చీఫ్ గుటెరస్‌ను 'పర్సనా నాన్ గ్రాటా'గా ప్రకటించామని పేర్కొంటూ.. ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు వెల్లడించారు.

మరోవైపు, క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడటంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భారీ తప్పిదానికి పాల్పడిందని, తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. తాజాగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ భద్రతా కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఇరాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అయితే, తమపై చేసిన క్షిపణి దాడి విఫలమైందని.. ప్రపంచంలోనే అత్యంత అధునాతన డిఫెన్స్ వ్యవస్థతోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా తమకు అండగా నిలిచిన అమెరికాకు నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు.

**ఆపరేషన్ ఫ్లవర్..!**

1977లో వివాదాస్పద ఆయుధ విక్రయ డీల్స్‌ను మించి వీరి బంధం బలపడింది. ఇరాన్ కోసం ఏకంగా ఇజ్రాయెల్ ఉపరితలంపై నుంచి ఉపరితలం పైకి ప్రయోగించే అణుక్షిపణులు సిద్ధం చేసే ప్రాజెక్టు చేపట్టింది. దీనికి ఆపరేషన్ ఫ్లవర్ అని పేరు పెట్టారు. ఇందుకోసం అడ్వాన్స్‌గా నాటి షా ప్రభుత్వం 260 మిలియన్ డాలర్ల చమురును ఇజ్రాయెల్‌కు సరఫరా చేసింది. ఈ విషయాన్ని 1986లో న్యూయార్క్ టైమ్స్ బయటపెట్టింది. ఇరాన్‌లో ఇస్లామిక్ క్రాంతి వరకు ఈ ప్రాజెక్టు కొనసాగినట్లు పేర్కొంది.

## ఇప్పుడు శత్రువులు...ఒకప్పుడు మిత్రులు

ఇప్పుడు ఇజ్రాయెల్-అమెరికా కవలలు వలే కలిసి ఉంటున్నాయి. కానీ, ఒకప్పుడు అమెరికాను కూడా లెక్క చేయకుండా ఇజ్రాయెల్ ఓ దేశానికి సాయం చేసింది. ఇప్పటికాలంలో ఇదొక నమ్మలేని నిజం. ఇరాన్-ఇజ్రాయెల్ కలిసి గతంలో ఓ దేశం మీద కొన్నేళ్లు పోరాడాయి. తాజాగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో టెహ్రాన్-టెల్‌అవీవ్ మధ్య నాటి బంధం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 1960ల్లో ఇరాన్-ఇజ్రాయెల్‌కు ఉమ్మడి శత్రువు ఇరాక్. అరబ్ దేశాల నుంచి ముప్పుతో నాడు టెల్‌అవీవ్ ఇబ్బందిపడేది. షియాల పాలనలోని టెహ్రాన్ ఇరాక్‌లోని సున్నీ నాయకత్వాన్ని తమ ప్రాంతీయ విస్తరణ లక్ష్యాలకు ముప్పుగా పరిగణించేది. దీంతో ఇరాన్‌కు చెందిన సీక్రెట్ పోలీస్ యూనిట్ సావక్ , ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సంస్థ మొస్సాద్ కలిసి కర్దు వేర్పాటువాదులను బలోపేతం చేసేవి. ఇరాక్‌లోని అరబ్ నాయకత్వానికి ఇవి మానని గాయంలా తయారయ్యాయి. ఈ క్రమంలో ఇరాన్-ఇజ్రాయెల్‌తో తుర్కియే కూడా కలిసింది. మూడు దేశాలు కలిసి ట్రైడెంట్ అనే కోడ్‌నేమ్‌తో గ్రూపును కూడా ఏర్పాటుచేశాయి. 1958 మొదట్లో ఇవి ఇంటెలిజెన్స్‌ను ఇచ్చిపుచ్చుకోవడం.. కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్లు చేపట్టడం వంటివి చేసేవి. ఇజ్రాయెల్‌కు అమెరికాతో ఉన్న బంధం, భౌగోళిక రాజకీయాల్లో బలపడాలనే అంశాలను దృష్టిలో పెట్టుకొని ఇరాన్ నేత మహమ్మద్ రెజా పలావీ ఈ బంధాన్ని బలోపేతం చేశారు. అమెరికాలో నాటి కెన్నడీ ప్రభుత్వం పలావీ పాలనపై అసంతృప్తితో ఉన్నా ఇది కొనసాగింది. ఫలితంగా 1960ల్లో టెహ్రాన్ ఇజ్రాయెల్ అప్రకటిత దౌత్యకార్యాలయం కూడా ఏర్పాటైంది. కానీ, అరబ్ ప్రపంచంలో టెల్‌అవీవ్‌పై వ్యతిరేకతను గుర్తెరిగి.. బహిరంగంగా మాత్రం విమర్శలు రాకుండా ఇరాన్ జాగ్రత్త పడింది.

## యుద్ధ విమానాల టైర్ల సరఫరా..

**ఇరాన్ 1980ల్లో అమెరికా తయారీ ఎఫ్-4 ఫాంటమ్ ఫైటర్ జెట్లు వాడేది. ఇస్లామిక్ విప్లవం తర్వాత టెహ్రాన్‌కు స్పేర్ పార్టులు ఇవ్వడం నిలిపేసింది. ఇరాక్‌తో యుద్ధం మొదలైన తొలినాళ్లలో టెహ్రాన్‌కు ఎఫ్-4 విమానం టైర్లు అవసరమయ్యాయి. దీంతో నాడు ఇజ్రాయెల్ వీటిని రహస్యంగా ఫ్రాన్స్‌కు తరలించి.. అక్కడి నుంచి ఛార్టర్డ్ విమానాల్లో ఇరాన్‌కు పంపింది. 1981లో ఈవిషయం వెలుగులోకి వచ్చింది. అప్పటికే ఓవైపు అమెరికాకు చెందిన 51 మంది దౌత్యవేత్తలు టెహ్రాన్‌లో బందీలుగా ఉన్నా ఇజ్రాయెల్ వీటిని పంపడం విశేషం. ఇరాక్ విజయాన్ని అడ్డుకోవడమే నాడు ఇజ్రాయెల్ లక్ష్యం.**

## విభేదాలు పెరిగాయిలా..

**1990ల నాటికి ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సహకారం తగ్గిపోయింది. ఇరాక్ ముప్పు తొలగిపోవడం, అరబ్ సోషలిజం, సోవియట్ ప్రభావంతో ఇరు దేశాల మధ్య సహకారం తగ్గింది. మరోవైపు టెహ్రాన్ ఇజ్రాయెల్ వ్యతిరేక హెజ్‌బొల్లా, హమాస్‌లకు మద్దతు ఇవ్వడం మొదలుపెట్టింది. ఇక అధ్యక్షుడిగా మహముద్ అహ్మదినేజాద్ అధికారంలోకి రావడంతో ఈ దూరం మరింత పెరిగింది. 2006లో హెజ్‌బొల్లాతో, 2008లో హమస్‌తో ఇజ్రాయెల్ పోరాడాల్సి వచ్చింది. ఈ గ్రూపులకు టెహ్రాన్ మద్దతు ఇచ్చింది. దీంతో ఇజ్రాయెల్-ఇరాన్ బద్ధ శత్రువులుగా మారాయి.**

---










కర్మన్‌ఘాట్‌లోని మాధవరం గేటెడ్ కమ్యూనిటీలో సద్దుల బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగ గా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తీర్చి దిద్ది నృత్యాలు చేశారు

### తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు

# ప్రతీకగా నిలిచిన బతుకమ్మ

తెలంగాణ పండుగ సంబురాలు బుధవారం తెలంగాణ వ్యాప్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. తంగేడు, జిల్లేడు, బంతి, చామంతి ఇలా తీరొక్క పూలతో మహిళలు పేర్చిన బతుకమ్మలు ప్రతి ఒక్కరిని ఎంతో ఆకట్టుకున్నాయి. బస్తీలలో , పల్లెపల్లెనా రంగు రంగుల పూలతో లోగిళ్లు పూల వనాలుగా మారి ఉయ్యాల పాటలతో మార్మోగాయి. ఆత్మీయతకు అనుబంధానికి అద్దం పట్టేలా మహిళలందరూ బతుకమ్మలతో ఓ చోట చేరి ఆటపాటలతో సందడి చేయడంతో బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.










# 'మహీష' టీజర్ సక్సెస్ మీట్

ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి, మౌనిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'మహీష'. ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. ఈ సినిమా సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇటీవల రిలీజ్ చేసిన ఈ చిత్రం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా.. మ్యూజిక్ డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ - మహీష చిత్రాన్ని వివిధ జానర్స్ కలిపి ఆసక్తికరంగా తెరకెక్కించారు దర్శకుడు ప్రవీణ్. మహీష మూవీలో మంచి మ్యూజిక్ చేసే అవకాశం కలిగింది. పాటలకు రెస్పాన్స్ బాగుంది. అలాగే రీసెంట్ గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్ చాలా మందికి రీచ్ అయ్యింది. మంచి వ్యూస్ దక్కుతున్నాయి. సినిమా కూడా మీ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. దర్శకుడు, హీరో ప్రవీణ్ కె.వి. మాట్లాడుతూ.. మహీష సినిమాను మా టీమ్ అంతా ఎంతో కష్టపడి రూపొందించాం. సెన్సార్ యూఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మంచి సినిమా చేశారంటూ సెన్సార్ వాళ్లు అభినందించారు. చిన్న సినిమాలు ఆడియెన్స్ కు రీచ్ అయ్యేలా చేయడం కష్టం. మీ మీడియా సపోర్ట్ ఉంటేనే అది సాధ్యం. రీసెంట్ గా రిలీజ్ చేసిన మా మూవీ టీజర్ కు దాదాపు రెండు లక్షల వ్యూస్ వచ్చాయి. ఇది పెద్ద నెంబర్ కాకపోవచ్చు కానీ మా మహీష సినిమా టీజర్ ప్రేక్షకులకు నచ్చిందని చెప్పేందుకు ఈ వ్యూస్ నిదర్శనం. మా సినిమాలో విలన్ గా చేసిన విజయ్ రాజ్ గారికి మంచి పేరొస్తుంది. మూవీ కంప్లీట్ చేసి రిలీజ్ కు రెడీగా ఉన్నాం. త్వరలోనే మూవీని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తాం. మహీష సినిమాలో మంచి మేసేజ్ తో పాటు ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది. ప్రేక్షకులు మా మహీష మూవీని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నామన్నారు. నటి శ్రీలత, మౌనికలు మాట్లాడుతూ.. మహీష మూవీలో ఇంపార్టెంట్ రోల్స్ చేశాము ఈ సినిమా మాకు మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాం. డైరెక్టర్ ప్రవీణ్, సినిమాటోగ్రాఫర్ సతీష్ ఎంతో సపోర్ట్ చేశారు. ఈ సినిమాకు టీమ్ వర్క్‌తో పని చేసి సినిమా బాగా వచ్చేందుకు కష్టపడ్డాం. థియేటర్స్ లో ఈ మూవీని చూసి ఆదరించండి. అన్నారు. నటుడు విజయ్ రాజ్ మాట్లాడుతూ.. మహీష మూవీలో విలన్ క్యారెక్టర్ లో నటించాను. మా సినిమా టీజర్ రిలీజ్ తర్వాత నాకు చాలా మంచి గుర్తింపు వచ్చింది. బాగా నటించాననే ప్రశంసలు వస్తున్నాయన్నారు. నటుడు పి.రమణా రెడ్డి మాట్లాడుతూ మహీష సినిమాను సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ లో కనిపిస్తాను. ఇప్పటిదాకా మా మూవీ నుంచి రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. టీజర్ బాగుందని అంతా చెబుతున్నారు. ఇదే పాజిటివ్ రెస్పాన్స్ థియేటర్ లోనూ దక్కుతుందని ఆశిస్తున్నామన్నారు.

# ఓటీటీలోకి విజయ్ ది గోట్..




విజయ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ది గోట్. వెంకట్ ప్రభుదర్శకత్వంలో వచ్చిన ఈ యాక్షన్ మూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి యాక్షన్ ప్రియులను మెప్పించింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి రానుంది. అక్టోబర్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఈవిషయాన్ని తెలుపుతూ నెటిక్స్ పోస్టర్ విడుదల చేసింది. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉండనుంది. విజయ్ సరసన మీనాక్షి చౌదరి నటించిన ఈ సినిమాలో త్రిష అతిథి పాత్రలో కనిపించారు.

**కథేంటంటే:** స్పెషల్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ బృందంలో ఏజెంట్‌లా పని చేస్తుంటాడు గాంధీ (విజయ్). కానీ, తన ఉద్యోగం గురించి భార్య అను (స్నేహ) కు అసలు చెప్పడు. తనొకసారి ఓ మిషన్ కోసం థాయ్ ల్యాండ్ వెళ్లాల్సివస్తుంది. అక్కడికి వెళ్లాక మిషన్ వల్ల గాంధీ కుటుంబానికి ఓ ముప్పు ఎదురవుతుంది. ఈ క్రమంలోనే తన ఐదేళ్ల కొడుకు జీవన్‌ను కోల్పోతాడు. ఆ ఘటనతో గాంధీ తీవ్రంగా కుంగిపోతాడు. తన వల్లే కొడుకును కోల్పోవాల్సి వచ్చిందన్న బాధతో ఉద్యోగం వదిలేస్తాడు. భార్య కూడా అతన్ని దూరం పెడుతుంది. అలా 15 ఏళ్లు గడిచిపోతాయి. ఓసారి ఓ పని విషయమై మాస్కోకి వెళ్లిన గాంధీకి అనూహ్యంగా తన కొడుకు జీవన్ (విజయ్) కనిపిస్తాడు. ఓ రౌడీ బృందం ఉచ్చులో చిక్కుకొని ఉన్న తన బిడ్డను కాపాడి భారత్కు తీసుకొస్తాడు. కొడుకు రాకతో గాంధీ కుటుంబం మళ్లీ కలుస్తుంది. ఇక అంతా బాగుందనుకున్న సమయంలో గాంధీ స్క్వాడ్ టీమ్ బాస్ నజీర్ (జయరాంను ఎవరో చంపేస్తారు. ఆ తర్వాత ఆ టీమ్లో ఒక్కొక్కరూ వరుసగా హత్యకు గురవుతుంటారు. మరి ఈ హత్యలకు కారణమెవరు? జీవన కు, ఈ హత్యలకూ ఉన్న లింకేంటి? తను తండ్రిని చంపాలని ఎందుకు పగబడతాడు? జీవన న్ను పెంచి పెద్ద చేసిన మేనన్ (మోహన్)కు.. గాంధీకి ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగలిన కథ.



# సూపర్ స్టైలిష్‌గా వరుణ్ తేజ్..

## మట్కా రిలీజ్ అనౌన్స్‌మెంట్ లుక్ వైరల్

టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ముందుగా ప్రకటించిన ప్రకారం రిలీజ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతూ వస్తోన్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన మట్కా టైటిల్ టీజర్ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు పెంచేస్తుంది. రామోజీఫిలిం సిటీలో మట్కా ఫైనల్ షెడ్యూల్ కొనసాగుతున్నట్టు ఇటీవలే ఓ వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ కథానుగుణంగా నాలుగు డిఫరెంట్ గెటప్స్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. మట్కాను వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేట్ చేయగా.. దీనికి సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.




# చరణ్.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు

## గేమ్ ఛేంజర్ పాటపై సమంత ప్రశంసలు

హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా..' అంటూ రెండో పాట విడుదలైన విషయం తెలిసిందే. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తున్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్టు ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్ హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. అన్‌మాచ్‌బుల్ అని పేర్కొన్నారు. దానికింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో గేమ్‌చేంజర్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'రా మచ్చా మచ్చా'... పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్ తో కియారా అద్వానీ,అంజలి, ఎస్ జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్చంద్ర, ప్రకాశారాజ్తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.

# ఈవారం థియేటర్లలో సినిమాల దండయాత్ర



ఈ వారం థియేటర్లపై చిన్న చిత్రాల దండయాత్ర ఓ రేంజ్‌లో ఉండనుంది. గత వారం విడుదలైన దేవర, సత్యం సుందరం వంటి భారీ చిత్రాల హవా కాస్త తగ్గడంతో ఈ సారి అర డజనుకు పైగానే సినిమాలు థియేటర్ల బాట పడుతున్నాయి. ఎక్కువగా తెలుగు నుంచి 8 సినిమాలు విడుదల అవుతుండగా ఒక్క డబ్బింగ్ చిత్రం లేకుండా అవన్నీ స్ట్రెయిట్ చిత్రాలే అవడం విశేషం. పైగా వాటన్నింటిలో పేరున్న నటీనటులు నటించడం, ఏదో ఒక ప్రత్యేకత ఉండడం మరో విశేషం. అయితే తెలుగు నుంచి వస్తున్న చిత్రాల్లో శ్రీవిష్ణు నటించిన స్వాగ్, పరుచూరి బ్రదర్స్ మనుమడు సుదర్శన్ నటించిన మిస్టర్ సెలబ్రిటీ, మంత్ర, మంగళ వంటి హిట్ చిత్రాల రూపొందించి సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఓషో తులసీరామ్ మళ్లీ దర్శకత్వంలో కబాలి ఫేమ్ సాయి ధన్సిక మెయిన్ లీడ్‌గా రూపొందిన దక్షిణ, సింగర్ నోయల్ నటించిన బహిర్భూమి, ఈటీవీ ప్రభాకర్ కుమారుడు చంద్రహాస్ హీరోగా నటించిన రామ్ నగర్ బన్నీ, ప్రిన్స్, నరేశ్ అగస్త్య నటించిన కలి వంటి చిత్రాలు ఈ శుక్రవారం ప్రేఓకుల ముందుకు వస్తున్నాయి.వీటితోపాటు హాలీవుడ్ నుంచి జోకర్, వైట్‌బర్డ్ అనే రెండు చిత్రాలు రెండు రోజులు ముందుగానే బుధవారమే థియేటర్లలోకి రాగా రెండు హిందీ, మూడు కన్నడ, నాలుగు తమిళ, ఐదు మలయాళ సినిమాలు ఈ వారం అయా రాష్ట్రాలలో ప్రజల ముందుకు వస్తున్నాయి. ఇక తర్వాతి వారం రజనీకాంత్ వెట్టయాన్, గోపీచంద్ విశ్వం, సుహాస్ జనక అయితే గనక, కన్నడ నుంచి మార్టిన్ వంటి భారీ చిత్రాలు దసరా పర్వదినం సందర్భంగా థియేటర్లలోకి రానున్నాయి.

# పిల్లలకు ఎక్కువగా యాంటీ బయాటిక్స్ వాడితే ముప్పు తప్పదు

**విశ్వంభర, ఫిచర్:**

ఔషధ చికిత్సలో యాంటీ బయాటిక్స్ శక్తిమంతమైన అస్త్రాలుగా ఉపయోగపడుతాయి. చిన్నారులకు వీటిని అవసరం లేకున్నా వినియోగిస్తే... 'ఉబ్బసం (ఆస్తమా)' బారినపడతారని వైద్యనిపుణలు హెచ్చరిస్తున్నారు. బాల్యంలో ఎక్కువగా యాంటీ బయాటిక్స్ ఉపయోగిస్తే ఉబ్బసం ముప్పు ఎందుకు పెరుగుతుంది? దాని ప్రభావం భవిష్యత్ జీవితంపై ఎలా ఉంటుందనే విషయాన్ని తెలుసుకుందాం.

పిల్లలకు యాంటీ బయాటిక్స్ ఇవ్వడం వల్లే కలిగే ఇబ్బందులపై ఆస్ట్రేలియాకు చెందిన 'మోనాష్ యూనివర్సిటీ' పరిశోధకులు ఎలుకలపై రీసెర్చ్ చేశారు. ఆ పరిశోధన వివరాలు తాజాగా 'టీబీసీ జర్నల్'లో ప్రచురితమైయ్యాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.60 కోట్ల మంది ఆస్తమాతో ఇబ్బందిపడుతున్నారని, ఈ వ్యాధితో ఏటా 4.55 లక్షల మంది చనిపోతున్నారని టీబీసీ జర్నల్ తెలిపింది. ఈ నేపథ్యంలో పిల్లల్లో ఉబ్బసం రావడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిలోఫర్ ఆసుపత్రి సీనియర్ పీడియాట్రీషియన్ ప్రొఫెసర్ తోట ఉషారాణి ఈటీవీ భారత్‌కు కీలక విషయాలు వెల్లడించారు.

**యాంటీ బయాటిక్స్ ఎఫెక్ట్స్..**

ఐదేళ్లలోపు పిల్లల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్లకు 90% కారణం వైరస్‌లే అని డాక్టర్ ఉషారాణి తెలిపారు. వీటి కారణంగా మొదటి రెండు, మూడు రోజులు జ్వరం ఎక్కువగా ఉండి, నాలుగైదు రోజులకు దానంతటదే తగ్గిపోతుందని వెల్లడించారు. కాకపోతే కొందరు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతారని, అవగాహన లేని కొందరు వైద్యులు కూడా చిన్నారులకు యాంటీ బయాటిక్స్‌ను సూచిస్తుంటారని ఆమె పేర్కొన్నారు. ఇలా వాడితే వాటికి నిరోధకత ఏర్పడటం ద్వారా పిల్లలకు భవిష్యత్‌లో నిజంగా అవసరమైన సమయంలో యాంటీ బయాటిక్స్ పనిచేయవన్నారు. ఈ కారణంగానే ఒకప్పుడు టైఫాయిడ్‌కు బాగా పనిచేసిన సిప్రోఫ్లోక్సాసిన్ మందు ఇప్పుడు ప్రభావం చూపడం లేదని తెలిపారు.

**12 ఏళ్లలోపు పిల్లల్లో 7.9% ముప్పు..**

పిల్లలకు చిన్న వయసులోనే పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఈ కీలక దశలో తల్లిపాలు పట్టడంతోపాటుగా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిచాల్సి ఉంటుంది. తద్వారా పిల్లల ఎదుగుదలకు, రోగ నిరోధకశక్తి చక్కగా పనిచేయడానికి ఈ బ్యాక్టీరియా తోడ్పడుతుంది. అయితే, యాంటీబయాటిక్స్ అధికంగా వాడితే పేగుల్లోని మంచి బ్యాక్టీరియకు కూడా నష్టం జరుగుతుంది. రోగ నిరోధక శక్తిపై ప్రభావం పడుతుంది. ఫలితంగా ఆస్తమా ముప్పు పెరుగుతుందని తెలుస్తోంది. ఒక అధ్యయనం ప్రకారం... ఇండియాలో 12 ఏళ్లలోపు పిల్లల్లోని 7.9% మందిలో ఆస్తమా కనిపిస్తోందని వెల్లడైంది. పిల్లలు, పెద్దలు కలుపుకొని.. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమా కారణంగా సంభవించే మరణాల్లో సుమారు 46% భారత్ నుంచే నమోదవుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. NLM కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది.

**పిల్లికూతలు-దొక్కల ఎగరవేత...**

ఆస్తమా ముందుగా దగ్గుతో వస్తుంది. పిల్లి కూతలు కనిపిస్తుంటాయి. పిల్లలు డొక్కలు ఎగరేస్తారు. ఆయాసం పెరుగుతుంటుంది. ఆహారం తీసుకోరు. పిల్లలు అదేపనిగా ఏడుస్తుంటారు. ఉబ్బసం పెరిగితే ఆక్సిజన్ అందక.. జీవన్మరణ సమస్య కూడా ఎదురవుతుందని డాక్టర్ ఉషారాణి తెలిపారు.

**తల్లి పాలే అత్యంత సురక్షితం...**

శిశువు పుట్టిన తొలి ఆర్నెల్లపాటు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని డాక్టర్ ఉషారాణి సూచిస్తున్నారు. ఆ తర్వాత రెండేళ్ల వరకు ఇతర ఆహారంతోపాటు తల్లి పాలను ఇస్తే ఆస్తమా బారినపడకుండా రక్షణ లభిస్తుందని ఆమె తెలిపారు. సీసా పాలతో పెరిగిన పిల్లలు, తక్కువ బరువుతో, నెలలు నిండకముందే పుట్టిన వారు, సిజేరియన్‌తో జన్మించిన పిల్లలకు ఉబ్బసం వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు పలు పరిశోధనల్లో తెలిలింది. అందుకే వైద్యులు యాంటిబయాటిక్స్ రాస్తే వాటి వాడకంపై పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రశ్నించాలని ఆమె సూచిస్తున్నారు.

**కాలుష్యం కూడా ప్రధాన కారణాలు..**

- మితిమీరిన పట్టణీకరణ
- ఎగ్జిమా, దద్దుర్లు, టాన్సిల్స్, ఇన్‌ఫెక్షన్లు
- వాయు కాలుష్యం, గాలిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయి పెరగడం
- జన్యుపర సమస్యలు
- ఇంట్లో బయటా దుమ్మూధూళీ బారినపడడం
- పరిశ్రమల నుంచి వచ్చే పొగ, అగర్‌బత్తీలు, దోమల నివారణ కాయిల్స్ నుంచి వచ్చే పొగ, సిగరెట్లు తాగేవారు వదిలిన పొగ కూడా పిల్లల ఆరోగ్యంపై పడుతుందని పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

**ఇన్‌హేలర్లతో తక్షణ ఉపశమనం..**

ఆస్తమాకు ఇన్‌హేలర్లను వాడితే పిల్లలకు అలవాటై పోతాయనే అపోహ కొందరు తల్లిదండ్రుల్లో ఉన్నాయని డాక్టర్లు అంటున్నారు. అందుకని సిరప్‌లు ఇవ్వాలని అడుగుతుంటారని వైద్యులు చెబుతున్నారు. కానీ వాటికంటే ఇన్‌హేలర్లే ఎక్కువ రక్షణ ఇస్తాయని వారు పేర్కొన్నారు. మందును సిరప్ రూపంలో మిల్లీగ్రాము డోసుల్లో ఇస్తారని, ఇన్‌హేలర్లలో మైక్రోగ్రామ్ డోసుల్లో ఇస్తారని నిపుణులు వెల్లడించారు. ఒక మైక్రోగ్రామ్ అంటే, ఒక మిల్లీగ్రామ్ డోసులో 1000 రెట్లు తక్కువ డోసు. ఇన్‌హేలర్ ద్వారా ఇచ్చే ఔషధం నేరుగా ఊపిరితిత్తులకు చేరుతుంది. తద్వారా వేగంగా ఉపశమనం కలుగుతుందని వెల్లడించారు.



Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com